18 సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
వ వసంతంలోకి ...
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 1 అక్టోబర్ 2024 పేజీలు : 11

# నేడు కేశంపేట్ మండలానికి ఎమ్మెల్యే శంకర్ రాక



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): మండల కేంద్రంలోని తొమ్మిది రేకుల గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న శ్రీ శ్రీ శ్రీ కిషన్ ప్రభు గీతాపారాయణం, ఆరాధన కార్యక్రమంలో మంగళవారం ఉదయం 10.00 గంటలకు షాద్ నగర్ ఎమ్మెల్యే విర్లపల్లి శంకర్ పాల్గొంటున్నారు. కేశంపేట మండల కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ లు,మాజీ సర్పంచులు వివిధ గ్రామాల యువజన మరియు మహిళా నాయకులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ కేశంపేట మండలం అధ్యక్షులు,గూడా వీరేశం, కేశంపేట్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు భాస్కర్ గౌడ్,ఓ ప్రకటనలో తెలిపారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

▶▶ తాండూరు ప్రజల ఆశీస్సులతో అభివృద్ధి చేసి చూపిస్తా

▶▶ రూ.600కోట్ల టర్నోవర్ నుంచి 2వేలు కోట్లకు పెంచిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



తాండూరు రూరల్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30)ః రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని,తాండూరు ప్రజలు నన్ను ఆశీర్వదించి గెలిపించారు తాండూరు నియోజకవర్గాన్ని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి చూపిస్తా' అని తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి అన్నారు.ఎల్మకన్న సొసైటీ సహకార సంఘం సమావేశం రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తాండూరు పట్టణంలోని సల్లా గార్డెన్లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి హాజరై మాట్లాడారు..తను డీసీసీబీ చైర్మన్ గా బాధ్యతలు తీసుకున్న తర్వాత మూడు సంవత్సరాల తక్కువ సమయంలోనే సొసైటీ బ్యాంకుల్లో విప్లవాత్మకమైన మార్పులకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. పేపర్లుకు స్వస్తి చెప్పి సొసైటీలో అన్ని సేవలు కంప్యూటరైజ్డ్ చేయడం జరిగిందని, సొసైటీ పై రైతులకు నమ్మకం కలిగిందన్నారు.డీసీసీబీ బ్యాంకు టర్నోవర్ 600 కోట్ల నుంచి 2000 కోట్ల వరకు పెంచడం జరిగిందన్నారు. మిగతా 3లో



# క్రీడలు సంపూర్ణ ఆరోగ్యాన్ని అందిస్తాయి

-షాద్‌నగర ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(సెప్టెంబరు30): ప్రతి ఒక్కరు నిత్యజీవితంలో సమయం దొరికినప్పుడల్లా క్రీడలకు ప్రాధాన్యత నిస్తే సంపూర్ణ ఆరోగ్యం తమ స్వంతమవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆద్వర్యంలో షాద్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్న 68 వ క్రీడా పోటీ లకు ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కోరారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న క్రీడాకారులను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల ద్వారా మానసిక ఉల్లాసం పెరిగి విద్యార్దులు చురుకుగా మారతారన్నారు. షాద్‌నగర్ నియోజకవర్గంలో ని పలు మండలాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొంటున్నారని ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన వారిని ఎంపిక చేసి జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనేందుకు అవకాశం కల్పిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మనోహర్‌తో పాటు వివిద మండ లాలకు చెందిన విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతన్నల పాలిట 'కాలుష్య భూతం'..!

▶▶ స్పాంజ్ ఐరన్ పరిశ్రమలతో అన్నదాత విలవిల

▶▶ అనుకున్నదొకటి..అయ్యింది మరొకటి ▶▶ వాయు నీటి కాలుష్యంతో తప్పని తిప్పలు



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు30) :పచ్చని పంటపొలాలు గల పల్లెల్లోకి పెద్ద పెద్ద కంపనీలు వస్తున్నాయంటే ఏమీ తెలియక అందరికి ఉపాది దొరుకుతుందని వారంతా సంబర పడ్డారు... కంపనీల ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందించారు.. అందరి ఆమోదంతో ప్రారంభమైన పరిశ్రమల నిర్మాణాలు పూర్తయ్యాయి... సీన్ కట్ చేస్తే పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి లేక, నిత్యం వాటి వల్ల వెదజల్లే కాలుష్య కోరల్లో చిక్కుకుని బిక్కుబిక్కు మంటూ జీవనం సాగిస్తున్న అన్నదాతల ఆక్రందన ఇది.. రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ నియోజకవర్గంలోని ఉమ్మడి కొత్తూరు మండలంలో మొదట పారిశ్రామిక వాడ అబివృద్ధి చెందింది. కాల క్రమేనా అది కాస్త ఫరూఖ్‌నగర్, కొందుర్గు, కేశంపేట మండలాలకు వ్యాపించింది. అయితే అలా వెలసిన పరిశ్రమల్లో కొన్ని ఎక్కువ మోతాదు నీటి, వాయు కాలుష్యం వెదజల్లే పరిశ్రమలే అధికంగా ఉన్నాయి. మిగతా 2లో

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలి

రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య






మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేసినప్పుడు వాటికి అవసరమైన సాక్ష్యాలను ప్రవేశపెట్టి కోర్టులో కేసులకు న్యాయం జరిగేలా చూడాలని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పోలీసు శాఖవారిని కోరారు. సోమవారం మేడ్చెల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావే శమం దిరంలో జరిగిన జిల్లా విజిలెన్స్ అండ్ మాని టరింగ్ కమిటీ సమావేశానికి ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథి గా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ వెంకటయ్య మాట్లాడుతూ... పోలీసులు కేసులు నమోదు చేస్తున్నారు. మిగతా 3లో

# గనుగల్‌లో అంబేద్కర్ విగ్రహం ముందు నిరాహార దీక్షను జయప్రదం చేయండి




- భూ కబ్జాదారుల నుండి భూములను కాపాడాలి
- ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు ను నిరాహారదీక్ష కు అనుమతి
- రాష్ట్ర బైండ్ల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు నందిగామ వెంకటేష్

యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):. తెలంగాణ రాష్ట్ర బైండ్ల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో యాచారం మండల పరిధిలో గునుగల్ గ్రామంలో ఆమరణ నిరాహార దీక్ష అక్టోబర్ 4 న జయప్రదం చేయాలని రాష్ట్ర బైడ్ల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు నందిగామ వెంకటేశ ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం యాచారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి, ప్రజా సమస్యలను పరిష్కరించాలని, చేపట్టే కార్యక్రమానికి అనుమతి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గునుగల్ గ్రామంలో సర్వేనెంబర్ 577, 578, 613/45/39,584 ల భూములను స్థానిక నాయకుల అండదండలతోటి కబ్జా చేసినట్లు ఆయన ఆరోపించారు. గ్రామ ప్రజలకు ఇండ్లు లేని నిరుపేదలకు ఇళ్ల స్థలాలు లేక అద్దెకు ఉంటున్నారని ఆయన గుర్తు చేశారు. అటువంటి ఇండ్ల స్థలాలను కబ్జాకు గురైందని తెలిపారు. రైతుల భూములకు పోవడానికి దారి లేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. భూములకు పోయే డొంక దారులని అగ్రవర్ణాలు కబ్జా చేసినట్లు ఆరోపిస్తే, తీవ్రమైన భయాభ్రాంతులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కబ్జాకు గురైన భూములను కాపాడాలని, గ్రామస్తుల సహకారంతో బైండ్ల పోరాట సమితి ఆధ్వర్యంలో అమరన నిరాహార దీక్ష చేపడుతున్నట్లు తెలిపారు. వేదిక సాగర్ హైవే రోడ్డుపై అంబేద్కర్ విగ్రహం దగ్గరికి ప్రతి ఒక్కరు పార్టీలకతీతంగా కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు.

# బతుకమ్మ కుంటను ఏర్పాటు చేయండి





శంకరపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) సింగాపురంలో బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ కుంటను ఏర్పాటు చేయాలని సింగపురం కు చెందిన ప్రజలు ఎమ్మార్వో సురేందర్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ మరియు చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో సింగపురంలో సర్వే నెంబర్ 390 లో గల మల్లికార్జున గుడి ఆవరణలో బతుకమ్మ కుంట ఉండేదని, ఇప్పుడు దానిని మూసివేయడంతో సింగపురం ఆడపడుచులకు బతుకమ్మ పండుగను జరుపుకోవడానికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగ సందర్భంగా బతుకమ్మ పండుగకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఇంతకుముందు ఉన్న స్థలంలోని బతుకమ్మ ఏర్పాటు చేయాలని వారు అన్నారు. బతుకమ్మలు విడిచిపెట్టుటకు ఇబ్బందులు లేకుండా అందరూ ఏర్పాటు చేయాలని వారు అన్నారు. గతంలో బతుకమ్మ కుంట ఉన్న స్థలం మల్లికార్జున స్వామి గుడికి చెందడంతో, అప్పుడు అక్కడ ఉన్న కుంటను మూసివేసారు. ఇప్పుడు ఈ స్థలం కోర్టు పరిధిలో ఉంది. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, అంజిరెడ్డి మరియు పాల్గొన్నారు.

# రైతన్నల పాలిట 'కాలుష్య భూతం'..!

**_మొదటిపేజీ తరువాయి..._** దీంతో రైతులు అనుకున్నది ఒకటి, జరిగింది మరోకటిగా తయారయ్యింది. తమ పిల్లలలకు ఉపాధి అవకాశాలు మెరుగు పడతాయని భావించిన అన్నదాతల ఆశయాలకు తూట్లుపడి, వారి జీవనాధారానికే గండి పడుతుంది. షాద్‌నగర్ నియోజకవర్గంలో రైతుల జీవన శైలిపై ప్రభావం చూపిన పరిశ్రమల్లో స్పాంజ్ ఐరన్ పరిశ్రమలే అధిక పాత్ర పోషించాయని చెప్పవచ్చు. ప్రతిరోజు రాత్రి వేళల్లో ప్రమాదకర కాలుష్యాన్ని వెదజల్లే స్పాంజ్ ఐరన్ పరిశ్రమలు రైతులు పండించిన పంటలు దెబ్బతినేందుకు కారణమవుతున్నాయి. నియోజకవర్గంలో మొత్తం 12 స్పాంజ్ ఐరన్ ప్యాక్టరీలు ఉన్నట్లు సమాచారం. అందులో కొత్తూరు మండలంలోని వినాయక స్టీల్స్, ఆనంద్ మెటాలిక్స్, తిరుపతి ఉద్యోగ్ ప్రైవేట్ లిమిటెడ్, బింజు మెటల్స్ అండశ్రీ అలైన్ ఇండస్ట్రీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉండగా ఫరూఖ్‌నగర్ మండలంలోని శివశక్తి, బింజు సారియా స్పాంజ్ అండ్ పవర్, కేశంపేట మండలంలో సుందర్ ఇస్పాత్ లిమిటెడ్ వంటి పరిశ్రమలు నెలకొన్నాయి. ఆయా పరిశ్రమల కారణంగా భూగర్బజలాలు కలుషితం కావడంతో రైతులు అనేక సందర్భాల్లో ఉద్యమించారు. అయినా సమస్యలు పరిష్కారం కాకపోవడంతో షాద్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది తాండ్ర వీరేందర్ రెడ్డి రైతాంగానికి అండగా ఉంటూ కాలుష్య పరిశ్రమలపై 2005 సంవత్సరంలో హైకోర్టులో పిల్ దాఖలు చేశారు. అయితే సుదీర్ఘ న్యాయ పోరాటం తరువాత సెప్టెంబరు 10 వ తేదీన హైకోర్టు తీర్పు వెల్లడించింది. జనావాసాలకు కిలోమీటర్ దూరంలో ఉన్న పరిశ్రమలను ఏడాది కాలంలోపు ఇతర ప్రాంతాలకు తరలించాలని, అదే విదంగా ఆయా కంపనీలు ప్రభుత్వం వద్ద డిపాజిట్ చేసిన మొత్తాన్ని బాధిత రైతులకు అందించాలని సూచించింది. దీంతో స్పాంజ్ ఐరన్ బారినపడి అల్లాడుతున్న రైతాంగానికి కొంత ఉపశమనం దొరికి నట్లయింది.

అందరూ స్థానికేత రులే...

పరిశ్రమల ఏర్పాటు ద్వారా ఉపాది అవకాశాలు పెరిగి తమ పిల్లలకు ఉద్యోగాలు వస్తాయని అప్పట్లో రైతులంతా బావించారు. కాని పరిశ్రమల యాజమాన్యం మాత్రం స్థానికులకు అవకాశం కల్పించకుండా బీహార్, ఒరిస్సా, జార్ఖండ్ రాష్ట్రాల నుండి కార్మికులను తీసుకువచ్చి పనులు చేయించుకుంటున్నారు. స్థానిక పరిశ్రమల్లో ఉద్యోగాలు లేక వాటి చుట్టు ఉన్న వ్యవసాయ పొలాల్లో కాలుష్యం కారణంగా పంటలు పండక రైతులు పడుతున్న బాధలు వర్ణణాతీతంగా మారాయి.

# గడ్డి అన్నారం నూతన చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 30):గడ్డి అన్నారం వ్యవసాయ (పండ్ల) మార్కెట్ నూతన చైర్మన్ గా నియమితులైన చిలుక మధుసూదన్ రెడ్డి, వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కర చారి, డైరక్టర్ అంజయ్య లను సోమవారం టిపిసిసి కార్యదర్శి కొత్తకుర్మ శివకుమార్, కాంగ్రెస్ పార్టీ తుర్కయాంజాల్ మున్సిపాలిటీ అధ్యక్షురాలు, కౌన్సిలర్ కొత్తకుర్మ మంగమ్మ మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుడ్ల అర్జున్,కొత్తకుర్మ యశ్వంత్, శ్యామల,రవి తదితరులు పాల్గొన్నారు.

# డిఎస్సీలో జిల్లా మొదటి ర్యాంకు సాధించిన బావండ్లపల్లి శ్రీకాంత్

★పి.ఇ.టి పోస్టుకు ఇర్విన్ యువకుడు బావండ్లపల్లి శ్రీకాంత్ ఎంపిక కావడం పట్ల సర్వత్రా హర్షం

★శ్రీకాంత్ కు అభినందనలు తెలిపిన యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్, పిఆర్‌టియు నేత వెంకట్‌రామ్‌రెడ్డిలు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): తెలంగాణ ప్రభుత్వం సోమవారం వెలువరించిన డిఎస్సీ ఫలితాల్లో మాడ్గుల మండలం ఇర్విన్ గ్రామానికి చెందిన బావండ్లపల్లి శ్రీకాంత్ 67.50 స్కోర్ సాధించి రంగారెడ్డి జిల్లాలో మొదటి ర్యాంకును దక్కించుకుని ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్ పోస్టును కైవసం చేసుకున్నారు. చిన్నతనం నుండే క్రమశిక్షణ పట్టుదలతో విద్యాభ్యాసం చేసే శ్రీకాంత్ విద్యతో పాటు క్రీడాల్లోను ముందువరుసలో ఉండేవాడని ఈ సందర్భంగా యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, పిఆర్‌టియు ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర నేత వి. వెంకట్‌రాంరెడ్డిలు పేర్కొన్నారు. అదే విధంగా గత యేడాది ఆగస్టులో వెలువడిన కామన్ పీ.జీ ప్రవేశపరీక్షలో బావండ్ల పల్లి శ్రీకాంత్ రాష్ట్రస్థాయిలో 8వ ర్యాంకు సాధించడం జరిగిందని వారు వివరించారు. అంతేగాకుండ ఇటీవల వెలువడ్డ ఫలితాల్లో బావండ్లపల్లి శ్రీకాంత్ గురుకులాల్లో ఫిజికల్ డైరెక్టర్ పోస్టును దక్కించుకున్నప్పటికి కోర్టు కేసు కారణంగా డిఎస్సీకి ప్రిపేర్ అయి జిల్లా టాపర్‌గా నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బావండ్లపల్లి శ్రీకాంత్ డిఎస్సీలో ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్ పోస్టును దక్కించుకోవడం పట్ల యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు దళపతిగౌడ్, పిఆర్‌టియు నేత వెంకట్‌రాంరెడ్డిలతో పాటు గ్రామస్థులు, శ్రీకాంత్ మిత్రబృందం ఆనందం వ్యక్తం చేశారు. అపే విధంగా ఇర్విన్ గ్రామానికి చెందిన పెంటమల్ల తేజ అనే యువకుడు డీఎస్సీలో 18వ ర్యాంకును సాధించినట్లు వారు వివరించారు.

# బాధ్యతలు చేపట్టిన విద్యాధికారికి సన్మానం



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): మండలం లో నూతనంగా బాధ్యతలు చేపట్టిన మండల విద్యాధికారి (meo) చంద్రశేఖర్ గారిని PRTU TS రంగారెడ్డి జిల్లా శాఖ పక్షాన శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేసిన జిల్లా శాఖ అధ్యక్షులు గోవర్ధన్, మాట్లాడుతూ... మండలంలో ఉన్న ఉపాధ్యాయుల సర్వీస్ బుక్కులను అన్నింటిని కూడా చాలా రోజుల నుంచి పెండింగ్ ఉన్నాయి కనుక వాటిని పూర్తి చేసి అందరికీ న్యాయం చేయాలని జిల్లా శాఖ పక్షాన గోవర్ధన్ కోరడం జరిగింది. ఎంఈఓ చంద్రశేఖర్, మాట్లాడుతూ.. త్వరలో మండలంలోని పాఠశాలల కు సంబంధించిన అన్ని సర్వీస్ బుక్స్ పూర్తి చేసి ఉపాధ్యాయులకు సర్వీస్ బుక్స్ అందిస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమం లో కేశంపేట్ మండల శాఖ అధ్యక్షులు ఏ. కర్ణాకర్ గౌడ్ ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర బాధ్యులు వేణుగోపాల్ , శరత్ చంద్ర, అసోసియేట్ అధ్యక్షులు గోవర్ధన చారి, రాష్ట్ర ఉపాధ్యక్షులు రాములు పాల్గొన్నారు.

# విద్యుత్‌శాఖ అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన విద్యుత్‌శాఖ ఏ.ఇలు, ఆమనగల్లు సబ్ డివిజనల్ అధికారితో సోమవారం కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ఈ సమావేశంలో ఆయా మండలాల్లో విద్యుత్ వినియోగదారులు, రైతులు ఎదుర్కొంటున్న విద్యుత్ సమస్యలు, కావాల్సిన వనరుల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హైద్రాబాద్‌లో సి.ఎం.డిని కలిసి కల్వకుర్తి నియోజకవర్గ వ్యాపంతంగా కావాల్సిన విద్యుత్ మౌళిక సదుపాయాల గురించి ఎమ్మెల్యే అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి విద్యుత్ సమస్యలు ఉత్పనం కాకుండ అధికారులు, ఉద్యోగులు అందుబాటులో ఉంటూ పర్యవేక్షించాలని సూచించారు. విధుల పట్ల అలసత్వం వహిస్తే కఠినచర్యలకు వెనుకాడబోమని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆమనగల్లు విద్యుత్ సబ్‌డివిజన్ ఏడిఇ శ్రీనివాస్, ఆమనగల్లు మండల ఏఇ సీతారాం, మాడ్గుల ఏ.ఇ శ్రీనివాసరావు, ఆయా మండలాల అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**★ జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి ★ ప్రజావాణి లో 63 ఫిర్యాదులు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః ప్రజావాణిలో వచ్చే సమస్యలను అధికారులు తక్షణమే పరిష్కరించాలని మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో (63) ఫిర్యాదులు ప్రజల నుంచి అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారులు తమ సమస్యలను అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవిన్యూ అధికారి జె ఎల్ బి హరిప్రియకి విన్నవిస్తూ



అర్జీలు సమర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే స్పందిస్తూ వాటిని వెంట వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్లైన్ పోర్టల్ లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు.

## ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలి....

**★పౌర హక్కుల అధికారి గోవింద్ ★కరణ్‌కోట్‌లో పౌరహక్కుల పై అవగాహన సదస్సు**



తాండూర్ రూరల్,మేజర్న్యూస్(సెప్టెంబర్30):ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని పౌర హక్కుల అధికారి గోవింద్ తెలిపారు.పౌర హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం తాండూరు మండలం కరణ్‌కోట్ గ్రామపంచాయతీ ఆవరణలో అవగాహన సదస్స నిర్వహించారు. ఈ సందర్భంగా పౌర హక్కుల అధికారి గోవిందు మాట్లాడుతూ.... పౌరహక్కులపై ప్రజల రక్షణ కోసమే చట్టాలు ఉన్నాయని తెలిపారు. పౌరులు తమ హక్కులను కాపాడుకోవాలని సూచించారు.మీ యొక్క గ్రామంలో కుల బహిష్కరణలు కానీ అంటరానివారు అని గాని ఎవరైనా దూషించిన వారి పైన చర్యలు ఉంటాయని తెలిపారు.గుళ్ళు ,గోపరాలకు ఎస్సీ,ఎస్టీ వాళ్ళని రానీయకుండా మిమ్మల్ని అంటరానివారీగా చూడడం ఇలాంటివి జరగకుండా మీకు అవగాహన కోసం ఇలాంటి కార్యక్రమాలు జరుగుతూ ఉన్నాయని,కాబట్టి మీరు కూడా ప్రస్తుత అవగాహన రహీతులుగా ఉండాలని కోరారు.అలాగే మీ యొక్క గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ పవన్ కుమార్, రెవిన్యూ అధికారి బాబు ,గ్రామపంచాయతీ సిబ్బంది, గ్రామ ప్రజలు ,పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**★ పీర్జాదిగూడ నగర మేయర్ అమర్ సింగ్**




మేడిపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో పీర్జాదిగూడ మేయర్ అమర్ సింగ్ ప్రజల నుంచి వచ్చిన పిర్యాదులను వినతి పత్రాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో సుమారు 07 ధరఖాస్తులు అందాయని మున్సిపల్ అధికారులు తెలిపారు. ప్రజావాణిలో వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించడమే ధ్యేయంగా అధికారులు పని చేయాలని మేయర్ అదికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారి శ్రీనివాస్ రెడ్డి,టిపిఓ సుకన్య తదితరులు పాల్గొన్నారని కమిషనర్ త్రిలేశ్వర్ రావు తెలిపారు.

## ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

**★జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ వెల్లడి ★ప్రజావాణికి 131 ఫిర్యాదులు**



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్(సెప్టెంబర్ 30)ఃజిల్లా స్థాయిలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి ఇప్పటివరకు జిల్లాకు సంబంధించిన పెండింగ్ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఆదేశించారు.ప్రజావాణి సమావేశం హాలు నందు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి అదనపు కలెక్టర్ రెవిన్యూ లింగ్యా నాయక్,అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సుధీర్ ల తో కలిసి జిల్లా కలెక్టర్ దరఖాస్తులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ....అధికారులందరూ తమ పరిధిలో ఇప్పటివరకు ప్రజావాణిలో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని అన్నారు.ప్రజావాణి కార్యక్రమానికి వివిధ ప్రాంతాల ప్రజల నుండి (131) దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.అందులో రెవిన్యూ శాఖ జిల్లా విద్యాశాఖ, మున్సిపాలిటీ, ఎంప్లాయిమెంట్, అగ్రికల్చర్, పంచాయతీరాజ్, లీడ్ బ్యాంకు, ఏడి లాండ్ అండ్ సర్వే, నుండి ఒక్కొక్కటి చొప్పున దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఆర్డీఓ వాసు చంద్ర, జిల్లా వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలి

**★ఎంపీడీవో రామకృష్ణ నాయక్**




కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ఃవిద్యార్థులు సమాజం పట్ల అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో రామకృష్ణ నాయక్ అన్నారు. కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మోడల్ స్కూల్ 10వ తరగతి విద్యార్థులకు స్వచ్ఛత ఈ సేవ క్విజ్ పోటీలు నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చదువుతూనే ఉన్నతమైన భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు, ప్రధానోపాధ్యాయుడు జనార్దన్ రెడ్డి, మోడల్ స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపాల్ లక్ష్మి, పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, కారోబార్ యాదయ్య, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ భాదితులకు తక్షణమే న్యాయం జరిగేలా చూడాలి

*మొదటిపేజీ తరువాయి...*

కాని కేసుకు అవసరమైన సాక్ష్యాలను సరైన విధంగా సేకరించి కోర్టులలో బాధితులకు న్యాయం జరిగేలా పోలీసు శాఖ వారు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులకు సంబంధించి వాటిని తక్షణమే పరిష్కరించి బాధితులకు వెంటనే న్యాయం చేయాలని ఈ విషయంలో సంబంధిత శాఖల అధికారులు అవసరమైన ప్రత్యేక చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టే పౌరహక్కుల రక్షణ చట్టం (ప్రొటెక్షన్ ఆఫ్ సివిల్ రైట్స్) పీసీఆర్), అట్రాసిటీ నివారణ చట్టం (ప్రివెన్షన్ ఆఫ్ అట్రాసిటీ పీవోఏ) చట్టాలను ఖచ్చితంగా అమయ్యేలా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఇప్పటి వరకు ఉన్న కేసుల వివరాలు వాటి పురోగతి ని ఛైర్మన్ అడిగి తెలుసుకొన్నారు. ఈ కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఏమాత్రం పెండింగ్లో ఉంచరాదని ఆయన సూచించారు. జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత శాఖల సమన్వయంతో తక్షణమే పరిష్కరించి బాధితులకు న్యాయం చేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని వివరించారు. ఈ కేసులపై విచారణ చర్యలను వేగవంతం చేసి సకాలంలో బాధితులకు న్యాయం జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. దీంతో పాటు అధికారులు ఎఫ్ఐఆర్ కేసులు నమోదు అయిన వెంటనే విచారణ దశలో ఉన్న బాధితులకు నిబంధనల మేరకు నష్టపరిహారం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విజిలెన్స్ అండ్ మానిటరింగ్కు సంబంధించి ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని సభ్యులను ఈ సందర్భంగా ఛైర్మన్ కోరారు. అట్రాసిటీ కేసుల్లో అవసరమైన కుల ధృవీకరణల జారీ లో చాలా వరకు జాప్యం జరుగుతుందని, అలా కాకుండా వీలైనంత తొందరగా ధృవీకరణలను జారీ చేయాలనిరెవెన్యూ అధికారులను కోరారు. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను సంబంధిత అధికారులు పూర్తి నిబద్ధతతో తమ విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. కేసులు పెట్టిన వారిపై రకరకాల ఒత్తిడులు వస్తుంటాయని దీనిని దృష్టిలో పెట్టుకొని వారికి పోలీసులు, ఇతర శాఖలు అండగా నిలవాలని ఛైర్మన్ స్పష్టం చేశారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్రెడ్డి మాట్లాడుతూ... జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు లేకుండా చూడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ విషయంలో కేసులు నమోదైన వెంటనే త్వరితగతిన దర్యాప్తు ప్రారంభించి వీలైనంత త్వరగా పూర్తి చేయాలని వారికి న్యాయం జరిగేలా చూడాలన్నారు. అనంతరం ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులు వారి వారి సమస్యలను ఛైర్మన్ కు విన్నవించుకోగా, ఛైర్మన్ స్పందిస్తూ సమస్యలను వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత పోలీసు అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి డిసిపి కోటిరెడ్డి, బాలానగర్ డిసిపి సురేష్, జిల్లా అదనపు కలెక్టర్ డి. విజయేందర్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, రాచకొండ, సైబరాబాద్ పోలీసు అధికారులు, జిల్లా ఎస్సి,ఎస్టి కమిటీ సభ్యులు వెంకటేష్, ధనరాజ్ నాయక్, జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అభివృద్ధి అధికారి వినోద్ కుమార్, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది

***మొదటిపేజీ తరువాయి...*** రైతులకు మరింతగా సేవలు అందించాలనే ఉద్దేశంతో త్వరలో లక్ష్మినారాయణపూర్ దగ్గర మరో నూతన డీసీసీబీ బ్రాంచ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ఛైర్మన్ గా ఉన్నప్పుడు రంగారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని సొసైటీలకు గోడౌన్ లు మంజూరు చేయడం జరిగిందని గుర్తు చేశారు.దేశంలో ఏ ప్రభుత్వం చేయలేని సాహసం సీఎం రేవంత్ రెడ్డి చేయడం జరుగుతుందని, అతి తక్కువ సమయంలోనే మూడు విడుతల్లో అర్హులైన ప్రతి రైతుకు రూ. 2 లక్షల లోపు 32 వేల కోట్ల రూపాయల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని అన్నారు.కొంత మంది సాంకేతిక కారణాలతో, కొన్ని డాక్యుమెంట్స్ లో వివరాలు బ్యాంకు ఖాతాకు పోల్చితే లోపాలు వస్తుండటంతో కొంత మందికి రుణమాఫీ కాలేదు, త్వరలోనే ప్రతి రైతుకు రుణమాఫీ చేసే బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని అన్నారు.తాండూర్ ప్రజల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా నాకు అవకాశం ఇచ్చారు.మీ అందరి ఆశీస్సులు, సూచనలతో ఈ దఫా కనివిని ఎరుగని రీతిలో తాండూర్ ను అభివృద్ధి చేసుకుందామని అన్నారు.రంగారెడ్డి జిల్లా డిసిసిబి వైస్ ఛైర్మన్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రంలో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరిగేలా ప్రజాపాలన కొనసాగుతుందని తెలిపారు. రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రెండు లక్షల రూపాయల రుణమాఫీ చేసినట్టు తెలిపారు. రైతుల శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తానని, తనకు పదవి రావడానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డికి, జిల్లా ఎమ్మెల్యేలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ లక్ష్మరెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్ పట్లోళ్ళ బాల్ రెడ్డి, వైస్ ఛైర్మన్ నర్సిరెడ్డి, పార్టీ అధ్యక్షుడు నాగప్ప, మాజీ వైస్ ఎంపిపి స్వరూప, నాయకులు థారసింగ్, ఉత్తమ్ చంద్, వడ్డే శ్రీనివాస్, శరణు బసప్ప, రాజ్ కూమార్,సీఈఓ శ్రీనివాస్,డైరెక్టర్లు, సొసైటీ సభ్యులు, రైతులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నీటి సరఫరాలో నిర్లక్ష్యం తగదు : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్




షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు30) : ప్రజలకు మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని మిషన్ భగీరథ అధికారులు ఎమ్మెల్యే ఆదేశించారు. సోమవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామీణ మంచినీటి సహాయకుల శిక్షణ శిభిరం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే పలు సూచనలు చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా నీటి సరఫరా చెయ్యాలని, ననీరు కలుషితం కాకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలన్నారు. ఏమాత్రం నీరు కలుషితమైనా ప్రజలు వ్యాదుల భారిన పడే ప్రమాదం ఉందని సూచించారు. ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించి నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. గత పాలకులు మిషన్ భగీరథ కోసం నిధులు ఖర్చుచేశారే కాని లక్ష్మాన్ని చేరుకోలేకపోయారన్నారు. జనాభాకు తగ్గట్టుగా నీటి సరఫరా ఉండాలని, పదిహేను రోజులకు ఒక సారి మిషన్ భగీరథ అధికారులు సమస్యలు రాకుండా సమీక్షా సమావేశాలు ఏర్పాటుచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఇంటర్ ఎస్ఈ ఆంజనేయులు, ఈఈ రాజేశ్వర్, డిఈ అబ్దుల్ బారీ, గ్రిడ్ డిఈ సందీప్, పలు మండలాల ఏఈలు వాటర్‌మెన్‌లు పాల్గొన్నారు.

# నాదర్గుల్ ప్రధాన రహదారి నిర్మాణ పనులను పరిశీలించిన... కార్పొరేషన్ మేయర్ పారిజాత



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 30): నాదర్గుల్ మెయిన్ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేషన్ మేయర్ పారిజాతా రెడ్డి.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల నాదర్గుల్ మెయిన్ రహదారి నిర్మాణ పనులను సోమవారం స్థానిక కార్పొరేటర్ తోట శ్రీధర్ రెడ్డి తో పాటు బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.... త్వరగతిగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉండేటట్లు చూడాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ జీ రఘు, డి ఈ ఈ యాదయ్య, కార్పొరేటర్లు తోట శ్రీధర్ రెడ్డి, నిమ్మల సునీత శ్రీకాంత్ గౌడ్, ఇంద్రసేన, నాయకులు బండారి బాబు, సుభాన్ యాదవ్, బంగారి అశోక్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# సమగ్ర విచారణ చేసి మా భూములు మాకు అప్పగించండి

## కలెక్టర్, ఆర్డీఓ, తహశీల్దార్‌ను కలిసి వినతి పత్రం అందజేసిన పిగ్లీపూర్ సీలింగ్ భూమి బాధిత రైతులు

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్-30) : కబ్జాకు గురైన పిగ్లీపూర్ సీలింగ్ భూముల పై సమగ్ర విచారణ చేసి తిరిగి తమకు అప్పగించాలని కోరుతూ గ్రామానికి చెందిన సీలింగ్ భూమి బాధిత రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ శశాంక్, ఆర్డీఓ అనంత్ రెడ్డి, తహశీల్దార్ సుదర్శన్ రెడ్డిని వేరు వేరుగా కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రభుత్వం కెటాయించిన సీలింగ్ భూమిని ఆక్రమించి అడ్డుకోవడానికి వెళ్లిన తమ పై దౌర్జన్యంగా రౌడీలతో దాడి చేయించిన కబ్జాదారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీలింగ్ భూమి రైతులు జిల్లా కలెక్టర్‌ను కోరారు. పిగ్లీపూర్ గ్రామం సర్వే నెంబర్ 17/1లో 63-10 గుంటల ప్రభుత్వ భూమి, ఇదే సర్వే నెంబర్‌లోని 56 ఎకరాల సీలింగ్ భూమితో కలిసి ఉన్న మొత్తం 119-10 గుంటల భూమి పై సమగ్ర సర్వే జరిపి కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని గుర్తించి హద్దురాళ్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్‌ను కోరారు. తాము కబ్జాలో ఉంటున్న భూమిని ఆక్రమించి యధేశ్చగా లేఅవుట్ చేస్తుంటే అడ్డుకోవడానికి వెళ్లిన తమ పై దాడులకు పాల్పడి పలువురికి రక్తగాయాలు చేశారని రైతులు కలెక్టర్ ముంధు ఆవేదన వ్యక్తం చేశారు. రియల్టర్లు ఆక్రమించిన సదరు ప్రభుత్వ భూమి విలువ సుమారు రూ.600 కోట్లు ఉంటుందని వారు తెలిపారు. న్యాయ వ్యవస్థలోని లోపాలను ఆసరాగా చేసుకొని రెవెన్యూ అధికారుల అండదండలతో నిరుపేదలైన తమను భయభ్రాంతులకు గురిచేసి తమ భూమిని లాగేసుకున్నారని రైతులు వాపోయారు. వెంటనే కబ్జాకు గురైన ప్రభుత్వ భూమిని పూర్తిస్థాయిలో సర్వే చేసి హద్దురాళ్లు గుర్తించి



రక్షించాలని, తమకు కెటాయించిన భూముల్లో పాగా వేసిన అక్రమార్కుల పై చట్టపరంగా ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేయాలని వారు కోరారు. ఎప్పటి నుంచి కబ్జాలో ఉంటున్న తమ భూములను కబ్జాదారుల చెర నుంచి విడిపించి తిరిగి తమకు అప్పగించాలని వారు కలెక్టర్‌ను ప్రాధేయపడ్డారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన కలెక్టర్ పిగ్లీపూర్ ప్రభుత్వ భూముల పై సమగ్ర సర్వే చేయాల్సిందిగా ఆర్డీఓ అనంత్‌రెడ్డి, తహశీల్దార్ సుదర్శన్ రెడ్డికి ఆదేశాలిస్తామన్నారు. అనంతరం ఆర్డీఓ అనంత్ రెడ్డి, తహశీల్దార్ సుదర్శన్ రెడ్డిలను కలిసి రైతులు వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీలింగ్ బాధిత రైతులు ముత్తయ్య, నాగయ్య, ఐలయ్య, రాములు, హనుమంతు, సత్యనారి, శంకర్, మురళి, లక్ష్మన్, శివ, వద్ద శీను తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు పరిశుభ్రత పాటించాలి

**-ప్రధానోపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస్**



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 30) ః ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమని ప్రధానోపాధ్యాయులు బెజవాడ శ్రీనివాస్ అన్నారు. ఎన్ఆర్‌జీఎస్ నిధులు, దాత చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి స్వంత నిధులు రూ.2లక్షలతో చేవెళ్ల ప్రభుత్వ బాలుర పాఠశాలలో నిర్మించిన మరుగుదొడ్లను విద్యార్థులు వినియోగించుకున్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.... పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు స్వచ్ఛత, ఆరోగ్యాన్ని కాపాడానికి మరుగుదొడ్లు ఉపయోగపడుతాయన్నారు. విద్యార్థులు పరిశుభ్రత పాటించడం వల్ల వ్యాధుల నివారణతో పాటు శుభ్రమైన వాతావరణం కలిగి ఉంటుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతల సహకారం ఎంతో అవసరమన్నారు.

# చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యత పెంపొందించుకోవాలి

## షాద్‌నగర్ జోనల్ లెవెల్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులు



కొందుర్గు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) : విద్యార్థిని విద్యార్థులు చదువుతో పాటు క్రీడలలో నైపుణ్యత పెంపొందించుకోవాలని ఇంచార్జి విద్యాధికారి గాయత్రి దేవి అన్నారు. సోమవారం పిఈటి స్వాములు ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతుల ప్రదానం చేశారని ఒక ప్రకటనలో తెలిపారు. షాద్‌నగర్ జోనల్ లెవెల్ క్రీడల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా షాద్‌నగర్ జోనల్‌లెవెల్ టోర్నమెంట్‌లో, 17 సంవత్సరాల బాలుర విభాగంలో కోకో ప్రథమ బహుమతి, 14 సంవత్సరాల బాలుర విభాగంలో కోకో ద్వితీయ బహుమతి, 17 సంవత్సరాల బాలుర విభాగంలో కబడ్డి ద్వితీయ బహుమతి, 17 సంవత్సరాల బాలుర విభాగం వాలీబాల్ ద్వితీయ బహుమతి, 14 సంవత్సరాల బాలికల విభాగం వాలీబాల్ ద్వితీయ బహుమతులు గెలిపొందారు. మండలంలోని విద్యార్థులు క్రీడల్లో అత్యధిక ప్రతిభను కనబర్చినందకు మండల ప్రజలు అభినందించారు.

# మహిళ కాంగ్రెస్ కార్యకర్తలకు అండగా ఉంటాం

**★సంక్షేమ పథకాలు అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**★మహిళా కార్యకర్తలకు నియామక పత్రాలు అందజేసిన కేఎల్ఆర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):మహిళా కాంగ్రెస్ కార్యకర్తలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మహేశ్వరం నియోజకవర్గ ఇన్చార్జి ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి అన్నారు. జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని మహిళా కాంగ్రెస్ కమిటీలో ఎన్నికైన మహిళలకు సోమవారం మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డితో కలిసి నియామక పత్రాలు అందజేశారు.ఈ సందర్భంగా కేఎల్ఆర్ మాట్లాడుతూ. మహేశ్వరం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి తాను అనేక కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కమిటీలో చోటు దక్కించుకున్న మహిళా కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను, అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కాంగ్రెస్ మైనార్టీ సెల్ చైర్మన్ యూసుఫ్ ఖాద్రి, పైజల్ ఖాద్రి, వసీం ,సయ్యద్ బిలాల్, మొహమ్మద్ బాయిస్ మాయిస్, అక్రాన్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# అపురూప కలయిక ఆత్మీయ సమ్మేళనం

**- 44 ఏళ్ల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరుపుకోవడం ఒక గొప్ప ఘట్టం**




గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని సాయిహర్ష నగర్ కాలనీలో నిర్వహించారు. 1979-1980 సంవత్సరంలో 10 వ తరగతి గోల్కొండ ప్రాంతంలోని ప్రభుత్వ పాఠశాలలో పూర్తి చేసుకొని 44 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం గొప్ప విశేషమని సర్వేపల్లి రామచంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చాలా సంవత్సరాల తర్వాత తమ తోటి చదువుకున్న స్నేహితుడు కుటుంబ సభ్యులతో కలిసి ఆత్మీయ సమ్మేళనం చేసుకోవడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. నేటి సమాజంలో చిన్న చిన్న వాటికి గొడవలు పెట్టుకొని మనస్పర్థలతో కొన్ని రోజులకే మర్చిపోయి స్నేహితులు ఉన్నారని, కానీ తమ మిత్రబృందం నాలుగు దశాబ్ధాల తర్వాత కూడా అదే చిరునవ్వుతో ఒకరినొకరు పలుకరించుకుంటూ తమ ఆత్మీయతను చాటుకున్నామని అన్నారు. దీంతో పాటు తమకు చదువులు చెప్పిన ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించామని వెల్లడించారు.

# బిసికమ్యూనిటి హాల్ సందర్శించిన చైర్‌పర్సన్ హేమలత



మహేశ్వరం, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 30): తుక్కుగూడ అంగడి బజారులో అసంపూర్తిగా ఉన్న బిసి కమ్యూనిటీ హాల్‌ను సోమవారం తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ బరిగెల హేమలత రాజు గౌడ్ కౌన్సిలర్,కమిషనర్ వెంకట్‌రాం, సందర్శించారు. గత 4 సంవత్సరాలనుండి ఈ కమ్యూనిటీ హాల్ నిర్మాణం ఆగిపోయి అసంపూర్తిగా ఉన్నది దీని విషయమై తుక్కుగూడ బీసీ కులసంఘాల నాయకులు చైర్‌పర్సన్ దృష్టికి తేవటంతో వెంటనే కమ్యూనిటీ హాల్ సందర్శించి అతి త్వరలో ఈ కమ్యూనిటీ హాల్ లో మిగిలిన పనులు పూర్తి చేయిస్తానని బిసి సంఘాల సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిసి కులసంఘాల నాయకులు, బీజేపీ నాయకులు,ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర కాలనీలో గాయత్రి మాత ఆలయం ప్రారంభం



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): మణికొండ మున్సిపల్‌లోని వెంకటేశ్వర కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి మాత ఆలయం ప్రారంభోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి, కౌన్సిలర్ రవికాంత్, కౌన్సిలర్ శ్రీకాంత్, పద్మారావు పాల్గొని గాయత్రి మాతకు పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందు పురాణాల ప్రకారం గాయత్రి మాతను సర్వ శక్తుల ఆది దేవతగా పూజిస్తారని అన్నారు. అమ్మవారి దయతో ప్రతి ఒక్కరు బాగుండాలని కొరుకున్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, స్థానికులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా పని చేస్తే ఎంతో సంతృప్తి గా ఉంటుంది : వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

★పదవీవిరమణ పొందిన జిల్లా అడిట్ అధికారిని సన్మానించిన కలెక్టర్,జిల్లా అధికారులు



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30)ఃప్రభుత్వ ఉద్యోగంలో బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు జీవితంలో ఎంతో సంతృప్తిని కలిగిస్తుందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ లోని సమావేశ హాలులో ఉద్యోగ పదవీ విరమణ పొందిన జిల్లా ఆడిట్ అధికారి వీరభద్రరావు కు జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఆయన మాట్లాడుతూ...., ప్రభుత్వ ఉద్యోగి బాధ్యతాయుతంగా పనిచేసినప్పుడు అధికారుల మన్ననలు పొందడమే కాకుండా వ్యక్తిగత సంతృప్తిని కలగజేస్తుందని అన్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల పనులు, స్వచ్ఛ ధనం, పచ్చ ధనం కార్యక్రమం, మండల ప్రత్యేక అధికారిగా తన వంతు బాధ్యతలు పూర్తి స్థాయిలో నిర్వహించారని అభినందించారు. ప్రతి ఉద్యోగికి పదవీ విరమణ తప్పనిసరి అయినప్పటికీ ఎన్నో సంవత్సరాలుగా సహ ఉద్యోగులతో పనిచేసి 34 సంవత్సరాలు బాధ్యతలు నిర్వహించారని అన్నారు. పదవి విరమణ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లింగ్యా నాయక్, సుధీర్, వికారాబాద్ ఆర్డిఓ వాసు చంద్ర, వివిధ శాఖల జిల్లా అధికారులు మల్లేషం, రేణుకాదేవి, బాబు మోజెస్, మోహన్ బాబు, డిపిఆర్ఓ చెన్నమ్మ, మైన్స్ ఎడి సత్యనారాయణ, పిఆర్ ఈఈ ఉమేష్, రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

# బిల్లులు చెల్లించకుంటే..... మాజీ సర్పంచులకు మరణమే దిక్కు...

★అప్పులు చేసి చేసిన పనులకు బిల్లు చెల్లించకపోతే ఆత్మహత్యలే శరణ్యం

★సకాలంలో బిల్లులు చెల్లించకుంటే ప్రభుత్వ కార్యాలయంలో ముట్టడిస్తాం

★చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మణ్



కుల్కచర్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్30): గ్రామ అభివృద్ధి కోసం అప్పులు చేసి పనులు చేసిన సర్పంచులకుపెండింగ్ లో ఉన్న బిల్స్ ను వెంటనే చెల్లించాలని చాపలగూడెం మాజీ సర్పంచ్ గండి లక్ష్మన్ అన్నారు. మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.... గతంలో చేసిన మన ఊరు మనబడిలో గ్రామాలలోని స్కూల్ ను సుందరంగా తయారుచేసి స్కూల్ ను మార్చామని స్కూల్ లను సుందరంగా తీర్చిదిద్దిన స్కూల్ చైర్మన్ లు, సర్పంచులు ప్రభుత్వ ఆదేశం పాటిస్తూ అప్పులు తీసుకువచ్చి పనిచేయడం జరిగిందని కానీ అధికారులు పనులు చేపించినంత శ్రద్ధ బిల్లులు ఇప్పించడంలో శ్రద్ధ చూపడం లేదని ఆయన ఆరోపించారు. ఇప్పటివరకు ఏఒక్క బిల్లు కూడా ప్రభుత్వం నుండి రాలేదని, మన ఊరు మనబడి పెండింగ్ లో ఉన్న బిల్స్ ఇప్పటి వరకు రాక పోవడంతో చేసినా చేసిన అప్పులు చెల్లించక పోవడంతో సకాలంలో బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి నెలకొందని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సకాలంలో బిల్లులు చెల్లించకుంటేమాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు, మాజీ స్కూల్ చైర్మన్ లు మాజీ ఉపసర్పంచ్ లు అందరం కలిసి ప్రభుత్వ కార్యాలయం ముందు ధర్నా చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# తాండూరులోని ప్రజావాణికి వివిధ సమస్యలపై పది దరఖాస్తులు

★ గత వారంలో 19 దరఖాస్తులు ★ ప్రజావాణికి స్పందన కరువు ★ పరిష్కారం లేకనే మొగ్గు చూపని జనం

తాండూరు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నాడు నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ సమస్యలపై పది దరఖాస్తులు వచ్చాయి. స్థానిక సబ్ కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్ ప్రజల నుండి వచ్చిన దరఖాస్తు లను స్వీకరించరు. వచ్చిన పది దరఖాస్తులలో రెవిన్యూ ఐదు, వ్యవసాయశాఖ రెండు, ట్రాన్స్ కో రెండు, అనిమల్ హస్పెంద్రి కి ఒక్క దరఖాస్తు వచ్చింది. వివిధ దరఖాస్తులను సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్ తీరుతేన్నులను తెలుసుకొని పరిస్కారం కోసం ఆయా శాఖలకు పంపి ఆదేశాలు ఇచ్చారు. ఇదిలా ఉండగా ప్రజా వాణి కార్యక్రమంకు పెద్దగా స్పందన రావడం లేదు అని చెప్పవచ్చు వివిధ సమస్యలపై ప్రజలు అర్జీలు పెట్టుకుంటున్న పరిస్కారం కావడం లేదు అని సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. దరఖాస్తులు ఇచ్చిన కొన్ని శాఖల అధికారులు అసలు స్పందించడం లేదు అని పలువురు అంటున్నారు. ఉదాహరణకు పెద్దేముల్ మండలం హన్మాపూర్ గ్రామానికి చెందిన ఇద్దరు మహిళలు రెండు నెలల క్రితం సర్వే కోసం మీసేవలో రుసుము చెల్లించి అట్టి రసీదుతో గత ఆర్డీఓ కార్యాలయంలో దరఖాస్తూ చేసుకున్న నేటి వరకు దిక్కు మొక్కు లేదు ఇలాంటి దరఖాస్తులు చాలా ఉన్నాయి అని చెప్పవచ్చు. గత వారంలో జరిగిన ప్రజావాణిలో 19 దరఖాస్తులు రాగ నిన్న జరిగిన ప్రజావాణికి పది దరఖాస్తులు వచ్చాయి. సమస్య లపై వచ్చిన దరఖాస్తులకు పరిస్కారం మార్గం లేకనే ప్రజలు పెద్దగా ప్రజావాణి పట్ల మొగ్గు చూపడం లేదు అని ప్రజా సంఘాల నేతలు అంటున్నారు.



# విద్యతోపాటు విద్యార్థులకు మానవతా విలువలు నేర్పించాలి : కార్పొరేటర్ సింగిరెడ్డి




మేడిపల్లి మేజర్ న్యూస్ సెప్టెంబర్ 30విద్యతోపాటు విద్యార్థులకు మానవతా విలువలను కూడా నేర్పించాలని బోడుప్పల్ కార్పొరేషన్ 5 వ డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి అన్నారు. ఈ మేరకు యూరో కిడ్స్ పాఠశాలలో ప్రిన్సిపల్ దీపం గోయల్ ఆధ్వర్యంలో నిర్వహించిన దాన ఉత్సవ్ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మారెడ్డి హాజరై అనంతరం అయన మాట్లాడుతూ పాఠశాలలోని విద్యార్థులను విద్యార్థి తల్లిదండ్రులను భాగస్వామ్యం చేస్తూ పలు అనాధాశ్రమాలకు పాఠ్య పుస్తకాలు, నిత్యావసర సరుకులు అందించడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు చిన్ననాటి నుండి ఇతరులకు సహాయం చేయడాన్ని నేర్పిస్తూ, ఉన్నత విలువలను పెంపొందిస్తున్నందుకు యూరో కిడ్స్ యాజమాన్యాన్ని అభినందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూరోకిడ్స్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, లాలన ఆర్గనైజేషన్ అనాధాశ్రమం విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# టిపిఓ శరభ లింగం సేవలు మరువలేనివి

★ వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్




వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)ః వికారాబాద్ మున్సిపల్ అభివృద్ధిలో భాగంగా టౌన్ ప్లానింగ్ అధికారిగా శరభ లింగం అందించిన సేవలు మరువలేనివని వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ అన్నారు. వికారాబాద్ మున్సిపల్ కార్యాలయంలో టిపిఓ శరభ లింగం పదవి విరమణ సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మంజుల శరభ లింగంని ఆయన సతీమణిని పూలమాల శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... శరభలింగం గారు తన కెరీర్ ప్రారంభంలో వికారాబాద్ మున్సిపాలిటీలోనే పదవి బాధ్యతలు చేపట్టి చివరికి ఇదే మున్సిపాలిటీ నుంచి పదవి విరమణ పొందడం అనేది చాలా అరుదుగా జరిగే సంఘటన అన్నారు. అలాగే తన శేష జీవితం కూడా కుటుంబ సభ్యులతో ఆనందంగా గడపాలని చైర్ పర్సన్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ జాకిర్ అహ్మద్, కౌన్సిలర్ సురేష్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, నాయకులు రామ్ నివాస్ రాటి, రమేష్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి వేణుగోపాల్, డిఈ రాకేష్ రెడ్డి, ఎన్జీవోస్ స్టేట్ ప్రెసిడెంట్ ప్రభాకర్ మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బిడ్డ ఆరోగ్య సంరక్షణ బాధ్యత వైద్యాధికారులదే

★డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ వెల్లడి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30)ఃప్రతి బిడ్డ ఆరోగ్య సంరక్షణ బాధ్యత వైద్యాధికారులదేనని డిఎంహెచ్ఓ పల్వాన్ కుమార్ తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో డిఎంహెచ్ఓ డాక్టర్ పల్వాన్ కుమార్ ఏప్రిల్ నుండి జిల్లాలో జరిగిన 5 మాతృ మరణాల గురించి ఎం సి హెచ్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ పవిత్ర మరియు డిప్యూటీ డిఎంహెచ్వోలు, సంబంధిత వైద్యాధికారులు, సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాతృ మరణాలు అందుకు గల కారణాలను కేసులవారిగా సంబంధిత వైద్యాధికారులను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....సిబ్బంది సేవ లోపం వల్ల గాని, అజాగ్రత్త వల్ల గాని గర్భవతులకు లేదా బాలింతలకు ఇబ్బందులు కలగకుండా జాగ్రత్త వహించాలని తెలిపారు. ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను ప్రాథమిక దశలోనే గుర్తించి తగు చికిత్సలు అందించడం వలన సాధారణ ప్రసవం జరిగే విధంగా జాగ్రత్త పడవచ్చని తెలిపారు. అధిక ప్రమాదకర లక్షణాలున్న గర్భవతులను గుర్తించి వారి పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించడమే కాకుండా ప్రసవం కూడా ఉన్నతశ్రేణి ఆసుపత్రిలో జరిగే విధంగా జాగ్రత్త వహించాలని సూచించారు. ప్రతి ఒక్క గర్భవతి, బాలింత మరియు పుట్టిన ప్రతి బిడ్డ ఆరోగ్యానికి భరోసానిచ్చేలా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు మరియు సిబ్బంది పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రవీంద్ర యాదవ్, శ్రీనివాసులు, డెమో పి హెచ్ సి వైద్యాధికారులు, సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



# పౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహనా ఉండాలి

★తహసిల్దార్ మురళీధర్,ఎస్ఐ అన్వేష్ రెడ్డి



కుల్కచర్ల రూరల్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ఃపౌర హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తహసిల్దార్ మురళీధర్, ఎస్ఐ అన్వేష్ రెడ్డి అన్నారు. సోమవారం కుల్కచర్ల మండల పరిధిలోనీ కామునిపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహించిన పౌరహక్కుల దినోత్సవం సందర్భంగా గ్రామస్థులకు అధికారులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... భారత రాజ్యాంగం పౌరులందరికి సమాన హక్కులు కల్పించిందన్నారు. ప్రజలు పౌర హక్కులపై అవగాహన కలిగి ఉన్నప్పుడే సమాజంలో మార్పు వస్తుందన్నారు. కుల వివక్ష లేకుండా గ్రామంలో అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలన్నారు. గ్రామాల్లో అంటరాని తనం వంటి అమానుషమైన చర్యలకు పాల్పడే వ్యక్తులపై చట్ట పరమైన చర్యలుంటాయ న్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

★జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీచైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డి ★కందుకూరులో 68 వ ఎస్‌జీఎఫ్ జోనల్ కబడ్డీ ఆటల పోటీలు




కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 30): విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించినప్పుడే ఉజ్వల భవిష్యత్‌కు దోహద పడుతుందని జడ్పీ మాజీ ఫ్లోర్ లీడర్ ఏనుగు జంగారెడ్డి, మహేశ్వరం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డిలు పిలుపునిచ్చారు. సోమవారం కందుకూరు మండల కేంద్రంలో పీసీఎం సంఘం అధ్యక్షులు భాస్కర్‌రెడ్డి, డిల్లీ రవికుమార్‌ల ఆధ్వర్యంలో నిర్విహించిన 68 వ ఎస్‌జీఎఫ్ మహేశ్వరం జోనల్ స్థాయి కబడ్డీ ఆటలపోటీలను ఎంపీడీవో సరిత, ఎంఈవో నర్సింహ ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించారు. ఇట్టి ఆటల పోటీలకు అండర్-14,17 బాలుర విభాగంలో 50 జట్లు, బాలికల విభాగంలో 30 జట్లు పాల్గొన్నాయి ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... క్రీడలు మానసిక,శారీరక ఉల్లాసం కలిగిస్తాయని అన్నారు. ఆరోగ్య ఉపయోగాలు, ఐక్యత, క్రమశిక్షణ అలవడుతుందని సూచించారు. భవిష్యత్‌లో ఉత్తమ క్రీడకారులుగా రాణిస్తే ఉద్యోగ అవకాశాలకు దోహదపడుతాయన్నారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుతులు అందజేశారు. ఉత్తమ ప్రతిభ కనభర్చిన క్రీడాకారులను జిల్లా స్థాయికి ఎంపిక చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కాకి రాములు,ి మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణానాయక్, రాకేష్ గౌడ్, విజ్ఞేశ్వర్ రెడ్డి, పాండురంగారెడ్డి, గాదే కుమార్, దర్శన్‌రెడ్డి,ప్రిన్సిపల్ విష్ణుప్రియ, పీడీలు,పీఈటీలు స్వామి,భాస్కర్‌రెడ్డి,అబ్దుల్లా, కిరణ్,అంజనేయులు, మల్లీశ్వరీ, శేఖర్, కిరణ్ ,ఉపాధ్యాయులు, మహేశ్వరం, కందుకూరు ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.






# రక్తదానం ప్రాణదానంతో సమానం

– ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్‌నగర్, మేజర్‌న్యూస్(సెప్టెంబరు30): రక్తాన్ని దానం చేయడమంటే ఒక ప్రాణాన్ని కాపాడటమేనని, రక్తదానం ప్రాణదానంతో సమానమని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని విజ్ఞాన్ డిగ్రీ కళాశాలలో యువసత్తా యూత్ , కళాశాల యాజమాన్యం సంయుక్తంగా రక్తదాన శిభిరం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా ఎమ్మెల్యే హాజరై ర్తదాన శిభిరాన్ని ప్రారంబించారు. అనంతరం రక్తదానం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమాజంలో యువతీ, యువకులు ఆపత్కాల సమయంలో రక్తదానం చెయ్యాలన్నారు. యువతీ యువకులు చిన్న వయస్సులో ఆరోగ్యంగా , బలంగా ఉంటారు కావున ఎక్కువ సార్లు రక్తదానం చేసే అవకాశం ఉంటుందన్నారు. రక్తదానం చేయడానికి యువత ఆసక్తి కనబరచాలని కోరారు. సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాల్లో యువత చురుకుగా పాల్గొనాలన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు చేపడుతున్న విజ్ఞాన్ కళాశాల యాజమాన్యాన్ని, యువసత్తా యూత్ సభ్యులను ఆయనప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ విశ్వనాథ్, ప్రిన్సిపల్ భవాని శంకర్, యువసత్తా లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలు స్నేహభావం పెంపుకు దోహదం చేస్తాయి

– కడ్తాల్ తాజా మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్



కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): కడ్తాల్ మండలం రావిచేడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం జోనల్ స్థాయి ఖో ఖో క్రీడా పోటీ లను నిర్వహించారు. రావిచేడ్ పాఠశాల పి.ఇ.టి మహ్మద్ సాబేర్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ క్రీడాపోటీలకు జోన్ పరిధిలోని కడ్తాల్, మాడ్గుల, తలకొండపల్లి , ఆమనగల్లు మండలాల పాఠశాలలకు చెందిన అండర్ 14-17 విభాగంకు చెందిన 200 మంది క్రీడాకారులు పాల్గొనగా కడ్తాల్ మండల తాజా మాజీ జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, మండల విద్యాధికారి సత్యనారాయణ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. పోటీలలో తలకొండపల్లి మండల క్రీడాకారులు మొదటి స్థానంలో, కడ్తాల్ క్రీడాకారులు ద్వితీయ స్థానంలో నిలిచారు. ఈ పోటీలలో ఉత్తమప్రతిభ కనబరిచిన క్రీడకారులను జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక చేయడం జరిగింది. ఈ సందర్భంగా పోటీలకు ముఖ్య అతిథులుగా హాజరైన కడ్తాల్ మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, ఎంఈఓ సత్యనారాయణ మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో స్నేహ పూర్వక వాతావరణాన్ని పెంపొదిస్తాయని, శారీరకంగా, మానసిక ఎదుగుదలకు తోడ్పడతాయని తెలిపారు. క్రీడాపోటీల నిర్వాహణకు సహకారించిన సహకార సంఘం డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్, గ్రామస్థులకు ఎంఇఓ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం విజేత జట్లకు మాజీ జడ్‌పిటిసి దశరథ్‌నాయక్, ఎంఇఓ సత్యనారాయణల చేతులమీదుగా బహుమతులు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ విజయ్, జోనల్ సెక్రెటరీ భీముడు, ఛైర్మన్ సువర్ణ, గ్రామ పంచాయతీ కార్యదర్శి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు వితలయ్య, , మహేందర్ రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బొప్పిడి గోపాల్ , నాయకులు రమేష్ గౌడ్ , ఆంజనేయులు, బాలకృష్ణ,, పవన్, మల్లేష్, , యాదయ్య,పాఠశాలల ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, క్రీడాకారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలి

– రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ మ్యాట్ చైర్మెన్ వల్లపు ఆంజనేయులు



గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30) : విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో పాల్గొని దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని రంగారెడ్డి జిల్లా రెజ్లింగ్ మ్యాట్ చైర్మెన్ వల్లపు ఆంజనేయులు అన్నారు. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని నార్సింగి గ్రామంలోని అండర్ 16-17 కుస్తీ టోర్నమెంటును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అంతర్జాతీయ కుస్తీ కోచ్ కృష్ణ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా మ్యాట్ చైర్మెన్ వల్లపు ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు చదువుతో పాటు క్రీడారంగంలో రాణించాలని కోరారు. ముఖ్యంగా కుస్తీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు తాము అన్ని రకాలుగా శిక్షణ ఇస్తున్నామని, అంతర్జాతీయంగా పోటీ చేసే సామర్థ్యాన్ని కల్పిస్తున్నామని అన్నారు. కుస్తీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు దేహదారుడ్యంతో పాటు సమాజంలో ఉన్నత స్థాయిలో ఎదగడానికి మానసిక ధైర్యం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కే.యాదయ్య, ఉపాధ్యక్షులు కే.వీరాలాల్, ఆర్గనైజింగ్ సెక్రటరీ పాండు, రాజ్‌కుమార్, శివరాజ్, శ్రీను, కుస్తీ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల పిర్యాదు..

## లైట్ తీసుకున్న విద్యుత్ అధికారులు



కొందుర్గు , మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30) : రోడ్డుపై విద్యుత్ వైరు తెగిపడితే.. గమనించిన పోలీసులు విద్యుత్ అధికారులకు ఫోన్లో సమాచారం అందించారు. అయినప్పటికి విద్యుత్ శాఖ అధికారులు స్పందించలేదు తీరా ప్రమాదమని బావించిన పోలీసులు తెగిపడిన విద్యుత్ వైరు ప్రక్కనే ఉన్న స్తంబానికి సరిచేసి ప్రమాదం జరుగకుండా చర్యలు తీసుకున్నారు. సంఘటన స్థలంలో ఏఎస్ఐ ఉండి ఫోన్ చేయించిన విద్యుత్ శాఖఅధికారులలో చలనం కన్పించలేదు. ఈ సంఘటన కొందుర్గు మండల కేంద్రంలో సాయంత్రం చోటుచేసుకుంది. కొందుర్గు శివారులో పరిగి రోడ్డు అటు వైపుగా వెళ్తున్న పోలీసులు విద్యుత్ వైర్లు తెగిపడిన విషయాన్ని గమనించి సిబ్బందితో ఫోన్ చేయించారు. అయినప్పటికి వార స్పందించకపోవడం మూలంగా ప్రక్కనే ఉన్న విద్యుత్ స్తంబానికి ఆ వైరును సరి చేయించారు. ఇలా పోలీసులు సీరియస్‌గా చేస్తే విద్యుత్ శాఖ అధికారులు స్పందించకపోవడం సర్వత్ర చర్చనీయాంశమైనది.

# మహేశ్వరంలో ఏబీవీపీ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు30): మహేశ్వరం మండల కేంద్రం గడికోటలో సోమవారం ఏబీవీపీ మహేశ్వరం శాఖ ఆధ్వర్యంలో బతుకమ్మ సంబరాలు ఘనం నిర్వహించారు. ఆ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్ కందడి శ్రీరామ్ పాల్గొన్ని మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర పండగ అయినటువంటి బతుకమ్మ సంబరాలను మహేశ్వరంలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది అన్నారు, అట్లాగే ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఏబీవీపీ కమిటీని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈకార్యక్రమంలో వీరపట్నం జిల్లా కన్వీనర్ శివకృష్ణ మహేశ్వరం నగర అధ్యక్షులు శ్రీనివాస మహేశ్వర నగర కార్యదర్శి రాజేష్ మహేశ్వరం నగర నాయకులు జేమల్ పూర్ రాఘవేంద్ర, వంశి, సయీద్,ప్రణీత్, అభిలాష్, ప్రవీణ్, చరణ్,దుర్గ,చరణ్,విజయ్,విజయ్, ఆదిత్య ,రోహిత్, సిధారత్,శ్రీకాంత్,బన్నీ, టిల్లు,మధు, తదితరులు పాల్గొన్నారు.

# రూ.9 లక్షల విలువైన వెండి ప్రభలు అందజేత



షాద్‌నగర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు30): పట్టణంలోని శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి దేవాల యానికి రూ.9 లక్షల రూపాయల విలువగల వెండి ప్రభలను విరాశంగా అందించారు. సోమవారం పట్టణానికి చెందిన వ్యాపారి ఆకుల వెంకటేశం సతీమని ఆకుల అరుణ కుమారుడైన ఆకుల రాఘవేందర్ జ్ఞాపకార్థంగాఆలయానికి వెండి ప్రభలను విరాళంగా ఇచ్చారు. ఆలయంలోని మహాలక్ష్మి దేవి, వినాయక స్వామి వార్లకు మకర తోరణాలు చేయించినట్లు వారు తెలిపారు. ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు కల్వ యాదగిరీష్‌కు వెండి ప్రభలను ఆకుల వెంకటేశ్ దంపతులు అందిచారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆకుల వెంకటేశం దంపతులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యసంఘం పట్టణ ప్రదాన కార్యదర్శి కల్వ మురళి, కోశాధికారులు వెంకటేశ్, బండారు వజ్రలింగం, గోపాలకృష్ణ, దాసరి చంద్రశేఖర్, సలహా సంఘం సభ్యులు పెద్ది రామ్మోహన్, గజ్జల వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్దులు సంతోషంగా ఉండాలి : సిడిపివో శాంతిశ్రీ



మహేశ్వరం,మేజర్‌న్యూస్(సెప్టెంబరు30): వృద్దులు ఎప్పుడు మానసికంగా ,ఉత్సహంగా సంతోషంగా ఉండాలని సిడిపివో శాంతిశ్రీ అన్నారు. బుధవారం తుక్కుగూడ మున్సిపాలిటీ రావిర్యాలలో వృద్దుల దినోత్సవ సందర్భంగా వృద్దులను సన్మానించారు.ఈ సందర్భంగా శాంతిశ్రీ మాట్లాడుతూ..వృద్దులకు సంబందించిన చట్టాల గురించి వివరించటం ,వృద్దులకు ఏలాంటి సమస్యలు ఉన్న టోల్ ఫ్రి నెంబరు 14567కి ఫోన్ చేస్తే అధికారులు వారి వద్దకు వచ్చి వారి సమస్యలను పరిష్కరిస్తారని అన్నారు.వృద్దులు తీసుకోవాలసిన పోషాకాహారం గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విద్యావతి, తేజస్వీని, హరితారెడ్డి, అంగన్‌వాడి టీచార్సు తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు వెళ్తూ ట్రాక్టర్ బోల్తా – ఒకరు మృతి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ ట్రాక్టర్‌లో అంత్యక్రియలకు వెళ్తున్న క్రమంలో ప్రమాదావశాత్తు ట్రాక్టర్ బోల్తా పడడంతో ఓ మహిళా మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండల పరిధిలో చోటు చేసుకుంది. ఈర్లపల్లి గ్రామానికి చెందిన మాల లాలప్ప తండ్రి సాయప్ప కుటుంబ సభ్యులు నాగసారాం గ్రామానికి అంత్యక్రియలకు వెళ్తున్నారు. మార్గమధ్యంలో టిఎస్ 31 ఎఫ్ 7085 ట్రాక్టర్ పై బయలుదేరుతుండగా దేవరపస్లాబాద్ గ్రామ శివారులో డ్రైవర్ అజాగ్రత్త వల్ల ట్రాక్టర్ అదుపుతప్పి ట్రాలీ బోల్తా పడి అక్కడికక్కడే ఒకరు మరణించారు. మిగతా వారికీ తీవ్రగాయాలయ్యాయి మెరుగైన చికిత్స కోసం కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు. అమృతమ్మ కుటుంబ సభ్యుల మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ రవి గౌడ్ తెలిపారు.

## పౌర హక్కులకు భంగం కలిగించొద్దు : ఎస్ఐ శంకర్




యాలాల మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ పౌర హక్కులకు భంగం కల్గించొద్దని ఎస్ఐ శంకర్ అన్నారు.కమల్ పూర్ గ్రామంలో సోమవారం పౌరహక్కుల దినోత్సవాన్ని నిర్వహించారు. పౌర హక్కులకు భంగం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కుల వివక్ష, అంటరానితనాన్ని నిర్మూలించాలని, అన్ని కులాలు,వర్గాల వారు సోదరభావంతో మెలగాలని సూచించారు ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారి వీరనందం మాట్లాడుతూ చట్టాలు, పౌరహక్కులపై అవగాహన సదస్సు నిర్వహించారు. బడి,గుడి అందరికీ సమానమేనని,వాటిల్లోకి ఎవరైనా పోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్: టి.రఘునాథ స్వామి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ మేడ్చెల్ జిల్లా,అల్వాల్‌లో కొనసాగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్‌సి) నిర్మాణ పనులను జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ టి.రఘునాథ్ స్వామి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....నిర్మాణ పనుల పురోగతి, ఆశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండేలా చూడడం, పురోగతిలో ఉన్న పనులను క్షుణ్ణంగా సమీక్షించారు. నాణ్యత ప్రోటోకాల్‌లకు కట్టుబడి ఉండటం యొక్క ప్రాముఖ్యతను చెప్పారు. ప్రాజెక్ట్ ట్రాక్‌లో ఉందని నిర్ధారించడానికి తదుపరి శ్రద్ధ అవసరమయ్యే ఏవైనా సవాళ్లను గుర్తించడానికి ఇంజనీరింగ్ వైద్య బృందాలతో చర్చలు జరిపారు. కార్యక్రమం లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వేణు గోపాల్, మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ శోభ, అల్వాల్ పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ యాకేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## చేపల వేటకు వెళ్లి తోట మొగులప్ప మృతి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ బషీరాబాద్ మండలం పరిధిలోని జీవన్గి గ్రామానికి చెందిన తోట మొగులప్ప (33) జీవన్గి గ్రామంలో శనివారం ఉన్న కాగ్న నది లో చేపల వేటకు వెళ్ళాడు. చేపలు పట్టే సమయంలో ప్రమాదవశాత్తు మొగులప్ప వాగులో పడి మృత్యువాత పడినట్టు మృతుడి తండ్రి వెంకటప్ప సోమవారం ఉదయం 10 గంటలకు బషీరాబాద్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై గఫార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## ఒక్క సీసీ కెమెరా 100 మందితో సమానం : సిఐ శ్రీధర్ రెడ్డి



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ మండలం లోని చంద్రకల్ గ్రామంలో గ్రామ పెద్దల సహకారం తో సీసీ కెమెరా సీఐ శ్రీధర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ... ఒక సీసీ కెమెరా 100 మందితో సమానం అన్నారు. సిసి కెమెరా ఏర్పాటు చేయడంతో గ్రామాల్లో చైన్స్ స్నాచింగ్ వాహనాల దొంగతనాలు మరియు గ్రామాల్లో జరిగే పలు గొడవలు కనుగొనుటకు మరియు వెహికల్స్ దొంగతనం జరగకుండా సీసీ కెమెరాలు ఎంతో తోడ్పడతాయని సిఐ శ్రీధర్ రెడ్డి తెలిపారు. కావున ప్రతి గ్రామంలో సీసీ కెమెరా ఏర్పాటుకు గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు ముందుకు వచ్చి ఏర్పాటు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ నర్సిరెడ్డి మాజీ ఉప్ప సర్పంచ్ నాగరాజు మరియు గ్రామ ప్రజలు ఎస్ఐ రవి గౌడ్ పోలీస్ సిబ్బంది శివకుమార్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు పౌష్టిక ఆహారం చిరుధాన్యాలపై అవగాహన



బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ బషీరాబాద్ మండల కేంద్రంలో బషీరాబాద్ సెక్టర్ లో గర్భిణులకు,అంగన్వాడి చిన్న పిల్లలకు చిరుధాన్యాలు, బాలామృతం పట్ల అంగన్వాడి ఉపాధ్యాయులు సోమవారం రోజు అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ అవగాహన కార్యక్రమాన్ని అంగన్వాడి ఉపాధ్యాయులు గర్భిణీలకు, చిన్న పిల్లలకు చిరుధాన్యాలు ఎక్కువగా తీసు కోవాలి, బాలామృతం వలన వారికి పౌష్టికాహారం లభిస్తుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజార్ జ్యోతి,అంగన్వాడి ఉపాధ్యాయులు శోభారాణి, శాంతాబాయి, వాణి శ్రీ, రమాదేవి,అన్నపూర్ణ,కృష్ణవేణి, సుకన్య,లలిత తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా వ్యవసాయ సహకార సంఘం బషీరాబాద్ సర్వసభ్య సమావేశం




బషీరాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ బషీరాబాద్ మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నావంద్గి లో చైర్మన్ వెంకట్రాంరెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో పిఎసిఎస్ చైర్మన్ మాట్లాడుతూ రైతులకు రుణమాఫీ కాని వారు అధైర్య పడకండి,తప్పకుండా అందరికీ రుణాలుమాఫీ అవుతాయని, ఇప్పటివరకు రైతులకు రుణమాఫీ అయిన వారు కొత్త రుణాలు తీసుకోవడం జరిగిందని,రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి,కొత్త రుణాలు పొందాలని, అన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా జాగ్రత్తలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, పిఎసిఎస్ సీఈఓ బందప్ప,పిఎసిఎస్ డైరెక్టర్లు రంగారెడ్డి,హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, నవీన్ రెడ్డి, పిఎసిఎస్ సిబ్బంది ఫారుక్,వెంకటయ్య, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## వెబ్సైట్‌లో డి.ఎస్సీ అభ్యర్థుల వివరాలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ డి.ఎస్సీ - 2024 పాఠశాల విద్యాశాఖ సంచాలకుల ఉత్తర్వుల ప్రకారం, సబ్జెక్టు వారిగాతెలంగాణ అభ్యర్థుల మెరిట్‌ఆధారంగా 1:3 ప్రకారం లిస్టును ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 వరకు ీ.ీ.ీ. ఖిభిజౌజ్ఞాఛీం.ఞజ్ఞాఙజ్ఞు, జౌఠి. జీ టంఛ్రీ ఛీౕ. ఝ్ఛుఛీభిజ్ఛిజూ వెబ్సైట్ లో పొందు పర్చినట్టు డి.ఈ.వో ఐ.విజయ కుమారి తెలిపారు. లిస్ట్ ప్రకారం అభ్యర్థుల సర్టిఫికేట్ వెరిఫికేషన్ ను అక్టోబర్ 1 నుంచి 5 వరకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల మధ్య జిల్లా పరిషత్ స్కూల్ (బాలుర) మల్కాజిగిరి లో నిర్వహించనున్నట్టు ఆమె వెల్లడించారు. ఈ తేదీలలో లిస్ట్ లో పొందుపరచబడిన అభ్యర్థులు వెబ్సైట్ లో ఉన్న ప్రొఫార్మాలో వారి వివరాలు పొందుపరచి, రెండు జతల సర్టిఫికేట్ జిరాక్స్ కాపీలు గెజిటెడ్ అధికారి సంతకాలతో సమర్పించ- వలసి ఉంటుందన్నారు. అభ్యర్థులు వారి ఒరిజనల్ సర్టిఫికేట్స్ను వెరిఫికేషన్ చేయించుకున్న తర్వాతజిరాక్స్ ప్రతులు సమర్పించాల్సి ఉంటుందని ఆమె సూచించారు.

## అక్రమంగా దేశం దాటుతున్న బోర్ వెల్ వాహనం పట్టివేత




పరిగి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ హైదరాబాద్ నుంచి కర్ణాటక, మహారాష్ట్ర మీదుగా ముంబై చేరుకుని అక్కడి నుంచి పోర్ట్స్ ద్వారా జాంబియా దేశానికి అక్రమంగా తరలిస్తున్న బోర్ వెల్ వాహనాన్ని పరిగి పోలీసులు పట్టుకున్న సంఘటన ఆదివారం అర్ధరాత్రి పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పరిగి ఎస్సై సంతోష్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని పరిగిలో కొడంగల్ చౌరస్తా సమీపంలో ఆదివారం అర్ధరాత్రి నమ్మదగిన సమాచారం మేరకు పెట్రోలింగ్ నిర్వహించగా నంబర్ ప్లేట్ లేని బోర్ వెల్ వాహనం (లారీ)ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. సదరు ఆ వాహనానికి ఎలాంటి నంబర్ ప్లేట్ లేకపోవడం తో వెంటనే వాహనాన్ని (లారీ) ని పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు పేర్కొన్నారు. పట్టుకున్న వాహనాన్ని హైదరాబాద్ లోని వనస్థలిపురం ప్రాంతంలో బోర్ బండి(లారీ )ని అసెంబిల్ ఫిట్టింగ్ జరుగుతుందని సమాచారం తెలిసిందన్నారు. దీనిపై తగు చర్యలు తీసుకోవడం కోసం పరిగి ఎంవిఐ కి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఈ బోర్ వెల్ బండి (లారీ ) హైదరాబాద్ నుంచి కర్ణాటక మహారాష్ట్ర మీదుగా ముంబై చేరుకుని అక్కడి నుంచి పోర్టు ద్వారా జాంబియా దేశానికి వెళుతున్నట్లు టాక్స్ ఇన్వైస్ లో ఉన్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## అంబేద్కర్ భవనంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు




వికారాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)፡ వేణుగోపాల్ మొదటి వర్ధంతి సందర్భంగా బ్లడ్ డొనేషన్ క్యాంపుపబ్లిక్ వాయిస్ ఫోరం ఆధ్వర్యంలో వికారాబాద్ అంబేద్కర్ భవనంలో బ్లడ్ డొనేషన్ క్యాంపు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పడిగల అశోక్ మాట్లాడుతూ... పబ్లిక్ వాయిస్ ఫోరం జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాలం గత సంవత్సరం యాక్సిడెంట్లు చనిపోయి సంవత్సరీకం సందర్భంగా పబ్లిక్ వాయిస్ పోరా ఆధ్వర్యంలో ఆయన ప్రధమ వర్ధంతికి గుర్తింపుగా బ్లడ్ డొనేషన్ క్యాంపు వికారాబాద్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేశారు. వేణు గత 15 సంవత్సరాలుగా బ్లడ్ బ్యాంకు ఇన్చార్జ్ ఆ పని చేస్తూ అటు ఉద్యోగం ఇటు కుటుంబ పోషణ మరోవైపు సామాజిక సేవ కార్యక్రమాలలో తూర్పుగా పాల్గొంటూ ఉండేవారు ఆయన చేసిన సేవలకు గుర్తింపుగా ఆయన అడుగుజాడల్లో అందరూ నడవాలని కోరుకుంటూ ప్రజల ప్రాణాలు కాపాడడానికి ఎంతో ముఖ్యమైన రక్తం ఆయన వర్ధంతి సందర్భంగా ఇవ్వడం సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి యాదగిరి, ఉపాధ్యక్షులు శేఖర్, పట్టణ అధ్యక్షులు శ్రావణ్ కుమార్, సలహాదారులు నర్సింలు రాజు కమిటీ సభ్యులు సుధాకర్ చంద్రశేఖర్ తేజ నర్సింలు ప్రవీణ్ ఉన్నారు.

## అగస్త్య విద్యాలయంలో బెల్ట్ టెస్టులు



వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)፡ వికారాబాద్ పట్టణంలోని అగస్త్య విద్యాలయంలో సోమవారం తెలంగాణ రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ తరపున శ్రీనివాస్ ఆధ్వర్యంలో బెల్ట్ టెస్టులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తైక్వాండో సెక్రటరీ డి.గోపాల కృష్ణ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. చిన్న తనం లోనే ఆత్మ రక్షణ కోసం అబ్బాయిలు – ముఖ్యంగా అమ్మాయిలకి తైక్వాండో కరాటే నేర్పవలసిన అవసరం ఉందని యాజమాన్యం తెలిపారు. తైక్వాండో కరాటే వలన పిల్లలలో మంచి ఆత్మస్థైర్యం ఏర్పడి రాబోయే కాలంలో భారత దేశానికి ఉత్తమమైన, శక్తివంతమైన యువకులను తయారు చేయడానికి కరాటే అవసరం చాలా ఉందని తెలిపారు .ఈ రోజుల్లో రోజుకు ఒక చోట అమ్మయిల పైన దాడులు జరుగుతున్నాయి, అవి మానసికంగా మరియు శారీరకంగా హింసకు గురౌతున్నారు.అలాంటి దాడులనుండి తమని తాము కాపాడుకోవడం కోసం కరాటే అవసరం ఉందన్నారు. కరాటే వలన మానసిక స్థాయిలో పిల్లలలో ఉత్తమమైన ఆలోచనలు రావడం,వారి చదువుల పైన ధ్యాస పెరగడం, వారి ప్రవర్తనలో మార్పులు ఉత్తమ లక్షణాలు అలవడుతాయని నిరూపణ జరిగింది. విద్యార్థుల యొక్క నైపుణ్యం ఆధారంగా బెల్ట్ లను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో అగస్త్య విద్యాలయం డైరెక్టర్ బుచ్చిరెడ్డి, కరస్పాండెంట్ సురేందర్ రెడ్డి, ప్రిన్సిపల్ అరుణ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం పని చేస్తాం...

▶▶ జర్నలిస్ట్ ఇండ్ల స్థలాల దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం ▶▶ టియుడబ్ల్యూజె ( ఐజెయు ) రాష్ట్ర కార్యదర్శి కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి( సెప్టెంబర్ 30): జర్నలిస్టుల సంక్షేమమమే ధ్యేయంగా టీ యు డబ్ల్యూ జే(ఐ జెయు) పని చేస్తుందని రాష్ట్ర కార్యదర్శి , రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం కొత్తపేటలోని బాబు జగ్జీవన్ రామ్ భవన్ లో సోమవారం టియుడబ్ల్యూజే రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వర్కింగ్ జర్నలిస్టుల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై జర్నలిస్టు ఇంటి స్థలాల దరఖాస్తు పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం గత పది సంవత్సరాలుగా యూనియన్ అనేక పోరాటాలు చేసిందని అన్నారు. ప్రస్తుతం ఇండ్ల స్థలాల కోసం చేపడుతున్నటువంటి విలేకరుల వివరాల సేకరణ అనంతరం నియోజకవర్గాల వారీగా లిస్టులను తయారుచేసి మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి అందజేస్తామని స్పష్టం చేశారు. ఆయన నుంచి ప్రభుత్వానికి నివేదిక అందజేసేందుకు రాష్ట్ర యూనియన్ నాయకులు కృషి చేస్తున్నారని తెలిపారు. సంఘాల కతీతంగా నియోజకవర్గంలో పనిచేస్తున్న అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల వివరాలను సేకరించాలని కోరారు. ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పినట్లు అసలు ఎవరు కొసరు ఎవరు అనేది తేల్చాల్సిన బాధ్యత మనపైనే ఉందన్నారు. క్షేత్రస్థాయిలో పనిచేసే అర్హులైన జర్నలిస్టులను గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. ఇంటి స్థలాలతో పాటు ఆరోగ్య భీమా కల్పన తదితర అంశాలపై పెద్ద ఎత్తున కసరత్తు జరుగుతుందని అన్నారు .త్వరలో జిల్లా కేంద్రంగా రాష్ట్ర స్థాయి పాత్రికేయుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించి సీఎం రేవంత్ రెడ్డి మన సమస్యలు పరిష్కరించడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయని అన్నారు. ఆత్మీయ సమ్మేళనం విజయ వంతం చేయవలసిన బాధ్యత మన అందరి పైన ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టియుడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ఉపాధ్యక్షుడు కటకం సుభాష్, కోశాధికారి సంరెడ్డి శశి పాల్ రెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజలు నచ్చే,మెచ్చే విధంగా పోలీస్ అధికారులు పని చేయాలి

▶▶ జిల్లాలో అక్రమ వ్యాపారాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలి ▶▶ అసాంఘిక కార్యకలాపాలను నివారించడంలో నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు ▶▶ మల్టీ జోన్-2 ఐజి వి. సత్యనారాయణ ▶▶ వికారాబాద్ టౌన్ పిఎస్‌ను ఆకస్మీకంగా తనిఖీ చేసిన ఐజి ▶▶ ఎస్పీ ఆఫీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన ఐజి









వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30)ఃఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా ను పాల్పడిన, మట్కా,జూదం లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన , గంజాయి లాంటి మత్తు పదార్థాల జోలికి వెళ్ళిన కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని మల్టీ జోన్-2 ఐజి వి. సత్యనారాయణ హెచ్చరించారు.పోలీస్ అధికారులు ప్రజలు నచ్చే,మెచ్చే విధంగా పనిచేయాలని సూచించారు.సోమవారం ఆయన వికారాబాద్ జిల్లాలో అకస్మాత్తుగా పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన వికారాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి పోలీస్ స్టేషన్ నందు నమోదైన కేసులను గురించి, పెండింగ్ ఫైల్స్ గురించి తెలుసుకున్నారు.అనంతరం ఆయన జిల్లా పోలీస్ కార్యాలంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా పోలీస్ అధికారులతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ గారి ఆదేశాల మేరకు జిల్లాలో పర్యటించి, పోలీస్ అధికారులతో సమావేశంలో పాల్గొనడం జరిగిందన్నారు.పోలీస్ అధికారులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యాలను తెలుసుకొని వాటిని దృష్టిలో పెట్టుకొని పనిచేయాలని, ప్రజలు మెచ్చే విధంగా, ప్రజలకు నచ్చే విధంగా పనిచేసి పోలీస్ డిపార్ట్మెంట్ కు మంచిపేరు తీసుకొని రావాలని ఆయన సూచించారు.ఇసుక, పిడిఎస్ బియ్యంలను అక్రమంగా తరలించిన, గంజాయి, మట్కా లాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వెంటనే కేసులు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. అలవాటు ప్రకారం ఇసుక,పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాను మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపైన రికార్డ్స్ నమోదు చేసి వెంటనే సస్పెక్ట్ షీట్స్ తెరవాల్సిందిగా ఆయన సూచించారు.జిల్లాలో పోలీస్ అధికారులు ఎన్ఫోర్స్మెంట్ ను పెంచాలని, ఫార్మ్ హౌస్ లు, రిసార్ట్స్ లలో మరియు జిల్లాలో ముఖ్యమైన ప్రాంతాలలో సిసిటివిలను ఏర్పాటు చేసుకొని అసాంఘిక కార్యకలపాలపైనా నిఘా పెట్టాలని తెలిపారు.సస్పెక్ట్స్, రౌడీ షీటర్స్ రోజువారీ కార్యాచరణ పైన పోలీస్ అధికారులు ఎప్పటికప్పుడు దృష్టి పెట్టాలని,అవసరం అనుకుంటే వారి రోజువారీ కార్యాచరణను జిడి ఎంట్రీ చేయాలని పేర్కొన్నారు.జిల్లాలో ఎక్కడ కూడా శాంతి భద్రతలకు విఘాతం కలుగకుండా పోలీస్ అధికారులు అందరూ కూడా కలసి పని చేయాలని, పోలీస్ అధికారులు క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ను పెంపొందించుకొని, నేరస్థులకు శిక్ష పడే విధంగా చేయాలని ఆయన తెలిపారు.అంతే కాకుండా పోలీస్ స్టేషన్ కు వచ్చే మహిళలు, వృద్ధులు మరియు చిన్న పిల్లలకు సంబంధించిన కేసులలో పోలీస్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పనిచేయాలని వారికి ఎటువంటి ఇబ్బంది కలుగకుండా చూడాలని పోలీస్ అధికారులను ఆయన ఆదేశించారు.తెలంగాణ రాష్ట్ర డిజిపి డా.జితేందర్ గారి ఆదేశాల మేరకు అసాంఘిక కార్యకలాపాలను నిరోధించే విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన పోలీస్ అధికారులపైనా కఠినమైన చర్యలు తప్పవని తెలిపారు.అనంతరం ఆయన మర్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఇంతకు ముందు పేకాట కేసులలో నేరస్థులు అయిన రఫీయోద్దీన్ మరియు ప్రభాకర్ గుప్తా లకు జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి ఆద్వర్యంలో కౌన్సిలింగ్ చేశారు.ఐజి ఆదేశాల మేరకు ఇద్దరి పైన సస్పెక్ట్ షీట్ నమోదుచేయడం జరిగింది.ఈ కార్యక్రమాల్లో జిల్లా ఎస్పీ కె.నారాయణ రెడ్డి,అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,వికారాబాద్,పరిగి,తాండూర్ డిఎస్‌పిలు శ్రీనివాస్ రెడ్డి,కరుణాసాగర్ రెడ్డి,బాలకృష్ణ రెడ్డి,వికారాబాద్ టౌన్,ధారూర్, మొమిన్‌పేట్, తాండూరు టౌన్,తాండూరు రూరల్,కొడంగల్,పరిగి సీఐలు నాగరాజు,భీమ్ కుమార్,నవీన్ కుమార్,సంతోష్ కుమార్,అశోక్,శ్రీధర్ రెడ్డి,శ్రీనివాస్,డిసిఆర్‌బి సీఐ ఆంజనేయులు,ఎస్బీ సీఐ,జిల్లాలోని ఎస్ఐలు,తదితరులు పాల్గొన్నారు.

## రైతు హామీల సాధన దీక్షలో పాల్గొన్న అందేలా శ్రీరాములు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):రాష్ట్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలకు నిరసనగా సోమవారం తెలంగాణ భారతీయ జనతా పార్టీ ప్రజా ప్రతినిధుల ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో చేపట్టిన 24 గంటల రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమంలో భాగంగా రైతులకు మద్దతు తెలుపుతూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ నిరసన దీక్షలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో హామీలు ఇచ్చి రైతన్నలను మోసం చేసిందని అన్నారు. ఒకే సంతకంతో 70 లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని నాడు రేవంత్ రెడ్డి వరంగల్ రైతు డిక్లరేషన్ లో హామీ ఇచ్చి ఇప్పుడు కేవలం 22 లక్షల మందికి రుణమాఫీ చేసి రైతాంగాన్ని మోసం చేశారని, రైతుల ఓట్లతో గద్దెనికి వాళ్లనే మోసం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. మరి అదే రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలే కూలిపోతాయని, కాంగ్రెస్ పార్టీని హెచ్చరించారు. నా మహేశ్వరం నియోజకవర్గం లో గత ప్రభుత్వం రైతుల దగ్గర నుంచి ఫార్మసిటీ పేరుతో వారి భూములు గుంజుకున్నారని, మళ్ళీ ఇప్పుడు ఫోర్త్ సిటీ పేరుతో ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల దగ్గర నుండి భూములు లాక్కుంటున్నారని అన్నారు. రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి, ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చే వరకు బిజెపి రైతన్నల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని, ప్రభుత్వం మెడలు వంచి హామీలు నెరవేరేవరకు రైతన్నలకు అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నరసింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, తుక్కుగూడ మున్సిపల్ అధ్యక్షుడు రచ్చ లక్ష్మణ్, బిజెపి సీనియర్ నాయకులు మంద పాండు, కిసాన్ మోర్చా నాయకులు బిజెపి, బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

## రైతు హామీల సాధన దీక్షకు తరలి వెళ్లిన నాయకులు



కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):శాసనసభ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షులు మోటే శ్రీనివాస్, మండల బిజెపి అధ్యక్షులు రొల్లు రఘురాం గౌడ్, యల్. విట్టల్ గౌడ్ అన్నారు.

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చ పిలుపు మేరకు మంగళవారం హైదరాబాద్ ఇందిరా పార్క్ లో నిర్వహించిన రైతు హామీల సాధన దీక్ష కార్యక్రమంలో పాల్గొని సంఘీభావం తెలిపిన కేశంపేట మండలం భారతీయ జనతా పార్టీ నాయకులు ,

భూసమోని కృష్ణయ్య, పద్మ కృష్ణయ్య, సామయ్య, ఐలయ్య, రొయ్యల శేఖర్, నరసింహ, వెంకటేష్, యాదగిరి, మహేష్, శివ, తదితరులు పాల్గొనడం జరిగింది. వారు మాట్లాడుతూ...2 లక్షల రూపాయల రైతు రుణమాఫీ హామీని సమగ్రంగా అమలు చేయాలి,

రైతు భరోసా హామీ ప్రకారం ఎకరాకు 15 వేల రూపాయలు వెంటనే విడుదల చేయాలి,కౌలు రైతులకు వ్యవసాయ కూలీలకు ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలి,ప్రధానమంత్రి ఫసల్ బీమా (పంటల బీమా) పథకాన్ని తెలంగాణలో అమలు చేయాలి, రైతు పండించిన వడ్లకు ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన విధంగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇవ్వాలి,ధరణి పోర్టల్ ను పూర్తిగా సమీక్షించి రైతుల ఇబ్బందులను పరిష్కరించాలి అని డిమాండ్ చేశారు.

# వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం ఆధ్వర్యంలో పంట పొలాల పరిశీలన



బషీరాబాద్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30)ః బషీరాబాద్ ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం వరి పరిశోధన స్థానం, రాజేంద్రనగర్ ప్రధాన శాస్త్రవేత్త లు డాక్టర్ ఆర్. రాంగోపాల్ వర్మ, డాక్టర్ వై. చంద్రమోహన్, డాక్టర్ టి. కిరణ్ బాబు, ఏరువాక కేంద్రం, తాండూర్, కోఆర్డినేటర్ టి. లక్ష్మణ్, శాస్త్రవేత్త, సి యమునా, తాండూర్, ఏ.డి.ఏ. సి.హెచ్. రుద్ర మూర్తి , యాలాల్ మండల వ్యవసాయ అధికారి సూర్య ప్రకాష్, సంయుక్తంగా యాలాల్, బషీరాబాద్ మండలాలలోని వివిధ గ్రామాలైన కాసింపూర్, నవంద్గి, క్యాద్గీరా, కొర్విచైడ్, చెన్నారం, విశ్వనాథ్ పూర్, యాలాల్ గ్రామాలలో పత్తి, వరి, మరియు కంది పంటలలో క్షేత్ర సందర్శనలు చేపట్టడం జరిగింది. వీటిలో భాగంగా ముఖ్యంగా వరిలో కాండం తొలిచే పురుగు, ఆకుముడుత పురుగును గమనించడం జరిగింది. వీటిని నివారించుకోవడానికి, కార్టాఫ్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రాములు లేదా క్లోరాంట్రనిలిప్రోల్ 0.3 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి మొక్క మొదల వద్ద చుట్టూ నేలంతా తడిచే విధంగా పోయడం వలన పురుగు ఉధృతిని నివారించుకోవచ్చు అని తెలియజేశారు. అదే విధంగా పొటాష్ లోపాన్ని సవరించుకోవడానికి చిరు పొట్ట దశలో పొటాష్ ఎరువులను వేసుకోవాల్సిందిగా సూచించారు. పత్తి పంటలో పచ్చ దోమ మరియు వడలు తెగులు ఉధృతిని గమనించి వాటి నివారణ చర్యల గురించి రైతులకు తెలియజేశారు. వడలు తెగులు నివారణకి లీటర్ నీటికి మూడు గ్రాముల కాపర్ ఆక్సి క్లోరైడ్ లేదా ఒక గ్రాము కార్బన్డాసిమ్ మిశ్రమాన్ని మొక్క మొదల వద్ద చుట్టూ నేలంతా తడిచే విధంగా పోయడం వలన వడలు తెగులను నివారించుకోవచ్చు అని తెలియజేశారు. వర్షపాతం తగ్గిన అనంతరం పొలంలో నీరు నిలువ ఉండకుండా మరుగు నీటిని తొలగించి, ఆ తర్వాత 20 కిలోల యూరియా, 15 కిలోల పొటాష్ మొక్కకు ఐదు సెంటీమీటర్ల దూరంలో వేసుకోవాలని రైతులకు సూచించారు. పచ్చ దోమ ఉధృతిని తగ్గించుకోవడానికి ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా ఫ్లొనికమైడ్ 0.3 గ్రా. లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. కంది పంటలో ఆకు చుట్టు పురుగు , ఫైటాఫ్తోరా ఎండు తెగులు గమనించడం జరిగింది అని తెలియజేశారు, ఆకు చుట్టు పురుగు నివారణకి ఐదు శాతం వేప గింజల కాషాయం లేదా ప్రొఫెనోఫాస్ 2 మిల్లీ లీటర్లు ,ఫైటాఫ్తోరా ఎండు తెగులు నివారణకి మాంకోజెబ్ 3 గ్రాములు లేదా మెటలాక్సిల్ 2 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాల్సిందిగా సూచించారు. ప్రస్తుతం కురుస్తున్న అధిక వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు, వివిధ యాజమాన్య పద్ధతుల గురించి రైతులకు సూచనలు చేశారు. అధిక తేమతో కూడిన వాతావరణం లో తెగులు ఉధృతి పెరగడానికి అవకాశం ఎక్కువగా ఉందని, నత్రజని ఎరువులని మోతాదుకు మించి వాడ రాదని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు నవీన్, గణేష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలి : డిసిసిబి డైరెక్టర్ ఎన్.కిషన్ నాయక్




వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30): రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని డిసిసిబి డైరెక్టర్ ఎన్. కిషన్ నాయక్ తెలిపారు. సోమవారం శివారెడ్డి పేట పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం అధ్యక్షుడు ముత్యం రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ...., అధిక దిగుబదులనిచ్చే ఆధునిక వంగడాలతో సాగు చేసి అధిక దిగుబడులు పొందాలని రైతులను కోరారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న మూడు ఎస్సి, ఒక ఎస్టి డైరెక్టర్ పోస్టులను భర్తీ చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఖాళీగా నాలుగు డైరెక్టర్ పోస్టులను భర్తీ చేసిందన్నారు. తాను పిఎసిఎస్ ఛైర్మన్ గా పని చేశానని, రైతులకు సేవ చేయడానికి ఎల్లప్పుడు సిద్ధంగా ఉంటానని అన్నారు. ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జె. రత్నారెడ్డి, డైరెక్టర్లు జె. వెంకట్ రెడ్డి, జనార్ధన్ రెడ్డి, నర్సిములు, శ్రీనివాస్ రెడ్డి, సిఇఒ ప్రభులింగం పాల్గొన్నారు.

# యాలాల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బి. మనోహర్ రెడ్డి





యాలాల్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః మండల కేంద్రంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ప్రారంభించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి యాలాల్ పీఏసీఎస్ ఛైర్మన్ సురేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశంలో పాల్గొని, ప్రసంగించిన ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ప్రతి రైతు కుటుంబానికి,రైతులకు త్వరలో అన్ని రకాల సేవలు అందించడానికి చర్యలు చేపడుతున్నామని సహకార సంఘం ఛైర్మన్ సురేందర్ రెడ్డి వెల్లడించారు నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులకు రుణాలతోపాటు అన్ని రకాల సేవలను అందించడానికే ప్రభుత్వం సింగిల్ విండోల ఏర్పాటు చేసిందని,ఆ పేరును సార్ధకత చేసేలా త్వరలోనే అన్ని రకాల సేవలను రైతులకు అందించేలా కృషి జరుగుతుందని అన్నారు. బ్యాంకులతో పోటీపడి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు తక్కువ వడ్డీతో ఎక్కువ రుణాలు రైతులకు అందిస్తూ బ్యాంకులకు దీటుగా పని చేస్తున్నాయని అన్నారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు నూతన భవనాలు నిర్మించడం జరిగిందని,ఈ కార్యక్రమంలో తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బాల్ రెడ్డి,సహకార సంఘం ఉపాధ్యక్షులు వడ్డే రాములు మాజీ ఎంపీపీ కరణం పురుషోత్తం రావు,మాజీ ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా మాజీ జెడ్పిటిసి సిద్రాల శ్రీనివాస్ కాంగ్రెస్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజు,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించిన నవ దంపతులు





వికారాబాద్,మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30) : ప్రేమించి పెండ్లి చేసుకున్న నవ దంపతులు పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించారు. వివరాలిలా ఉన్నాయి. చేవెళ్ల మండలం, రేగడి ఘణపూర్ గ్రామానికి చెందిన రాయికంటి ప్రశాంత్ (25), పూడూర్ మండలం, రేగడి మామిడిపల్లి గ్రామానికి చెందిన మహేశ్వరి (21) గత 5, 6 సంవత్సరాలుగా ప్రేమించుకుంతున్నారు. ఇరువురి పెండ్లికి కుటుంబ సభ్యులు ఒప్పుకోగా, ప్రశాంత్ కుటుంబ సభ్యులు రేపు, మాపు అంటూ కాలయాపన చేయడంతో అమ్మాయి కుటుంబ సభ్యులు చన్గోముల్ పోలీస్ స్టేషన్ ను అశ్రాయించారు. దీంతో మహేశ్వరి, ప్రశాంత్ లు దామగుండం రామలింగేశ్వర ఆలయంలో వివాహం చేసుకున్నారు. అనంతరం చన్గోముల్ పోలీస్ స్టేషన్ కు వెళ్లి రాతపూర్వకంగా రాసుకుని బంధుమిత్రులతో కలిసి తమ గ్రామానికి వెళ్లారు.

# మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలి

## దసరా తర్వాత మాదిగల అలైబలై కార్యక్రమం



కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 30): తెలంగాణ రాష్ట్రంలోని మాదిగలకు 12 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, జిల్లాల వారీగా వర్గీకరణ చేయాలనే డిమాండ్‌తో దసరా తర్వాత జిల్లాలో మాదిగల అలైబలై కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు డీవీయంసీ సభ్యుడు కే.దస్తప్ప, అంబేడ్కర్ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు యు.రమేశ్‌బాబు, పరిగి నియోజకవర్గ అధ్యక్షుడు ఎన్.రమేశ్‌బాబు, మాజీ డీవీయంసీ సభ్యుడు పి.శ్రీనివాస్, అంబేడ్కర్ సంఘం కొడంగల్ ఉపాధ్యక్షుడు జీ.జగన్‌మోహన్ తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లో ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మెన్ డాక్టర్ పిడమర్తి రవితో వారు సమావేశమయ్యారు. వికారాబాద్, చేవేళ్ల, తాండూర్, పరిగి, కొడంగల్ నియోజకవర్గాల్లో ఉన్న మాదిగలతో మండల స్థాయి సమావేశాలు నిర్వహించాలని చర్చించినట్లు తెలిపారు. మండల స్థాయి సమావేశాల అనంతరం కొడంగల్‌లో అలైబలై కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి రాష్ట్ర నాయకులతో పాటు ఎస్సీ కార్పోరేషన్ మాజీ ఛైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి హాజరు కానున్నట్లు వారు తెలిపారు. ఈ నెల 3న కొడంగల్‌లో నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

# ప్రతి ఉద్యోగి తన పదవీకాలంలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయి

★ జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. వెంకయ్య



మోమిన్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30)ః ప్రతి ఉద్యోగి తన పదవి కాలంలో చేసిన సేవలు చిరస్థాయిగా నిలుస్తాయని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎం. వెంకయ్య తెలిపారు సోమవారం మండల కేంద్రంలోని నంది వాగు ప్రాజెక్టు సమీపంలో మత్స్య శాఖ కార్యాలయంలో ఎం ఏ రషీద్ అసిస్టెంట్ ఇన్స్పెక్టర్ పదవి విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఉద్యోగికి పదవి విరమణ తప్పదు అన్నారు 36 సంవత్సరాల పాటు మత్స్య శాఖలో వివిధ సేవలు అందించిన రషీద్ పదవి విరమణ పొందడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా మత్స్య శాఖ అధికారి నరసింహారావు, జిల్లా మత్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘ అధ్యక్షులు శ్రీధర్, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, ఎఫ్ డి ఓ ఏం సౌజన్య, ఫీల్డ్ మాన్ ఎఫ్ ఎఫ్ ఓ మునీందర్, లక్ష్మి, ఎఫ్ ఎ మహేష్, యాదయ్య ,డైరెక్టర్స్ అనంతయ్య, కిష్టయ్య, పెంటయ్య, టి. నర్సింలు, రాజు, రేణుక, సత్తయ్య, హనుమంతు, మత్స్య శాఖ సంఘం సొసైటీ సెక్రటరీ అంబదాసు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు హక్కులతో పాటు భాద్యతను గుర్తించాలి

ఏ.యస్.ఐ వెంకటయ్య,తుల్జారాంగౌడ్.



మర్పల్లి మేజర్‌న్యూస్ (సెప్టెంబర్30)ప్రతి పౌరుడు తన హక్కులతో పాటు భాద్యతలను గుర్తించాలనీ గ్రామాలలో అందరు కులమతాలకు అతీతంగా కలిసిమెలసి జీవించాలనీ మర్పల్లి ఏ.యస్.ఐ వెంకటయ్య,సిరిపురం వార్డెన్ తుల్జారాంగౌడ్‌లు పేర్కోన్నారు.మర్పల్లి మండలంలోని కొంశెట్‌పల్లి గ్రామపంచాయతీ అవరణలో కార్యదర్శి ప్రశాంత్‌కుమార్ అద్య క్షతన సోమవారము పౌరహక్కుల పై గ్రామస్తులతో అవగహాన సదస్సును నిర్వహించారు. ఈసందర్బంగా వారు మాట్లాడుతూ ప్రజలు హక్కులతో పాటు తమ భాద్యతలను కూడా గుర్ధించాలనీ గ్రామంలో అందరు కలిసి మెలసి జీవించాలనీఅసాంగిక కార్యక్రమాలకు యువతను దూరంగా ఉండేలా తల్లి దండ్రులతో పాటు ప్రతి పౌరుడు తమ భాద్యతగా గుర్ధించాలనీవారు సూచించారు.చదువుకునే పిల్లలనువ్వరైనా పనిలో పెట్టుకుంటే చట్టరీత్య చర్యలు తప్పవనీ ఏయస్.ఐ తెలిపారు.ప్రభూత్వం అనేక సంక్షేమ పథకాలు విద్యార్ధులకు పెట్టిందనీ వాటిని సద్వినియేగం చేసుకునిపైచదువులు చదువకోవాలనీచదువు కష్టంతో కాకుండా ,ఇష్టంతో చదు వుకుంటే జీవితంలో రానిస్తారనీ వారు అన్నారు.బాల్యవివహాలు బాలికల పట్ల గొడ్డలి పెట్టనీ చదు వుకుంటే బాలికలు తమ కుటుంబంతో పాటు సమాజాన్ని తీర్చిదిద్దుతారనీ వారన్నారు.ఈకార్యక్రమంలో వీరేశ్‌గౌడ్ గ్రామస్తులు పాల్గోన్నారు.

# భూమి కలిగిన రైతులే ఓటు హక్కు వినియోగానికి అర్హులు

▶▶ రైతు సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం సేవలు ▶▶ రైతులు తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలి ▶▶ బాటసింగారం రైతు సేవా సహకారం సంఘం సర్వ సభ్య సమావేశంలో చైర్మన్ చేగూరి భరత్ కుమార్



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్-30) : రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార సంఘం సేవలు ఉంటాయని, రైతులు తీసుకున్న పంట రుణాలు సకాలంలో చెల్లించి బ్యాంక్ అభివృద్ధికి సహకరించాలని చైర్మన్ చేగూరి భరత్‌కుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండల కేంద్రంలోని బాటసింగారం రైతు సేవా సహకారం సంఘం 55వ సర్వ సభ్య సమావేశం సోమవారం చైర్మన్ చేగూరి భరత్ అధ్యక్షతన సంఘ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా బ్యాంక్ అభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు, ఇబ్బందులు, సూచనల పై రైతులతో పాలకవర్గం చర్చించింది. ఈ సందర్భంగ రైతులు పలు అంశాల పై సుదీర్ఘంగా చర్చించి పాలక వర్గానికి తమ సలహాలు, సూచనలు చేశారు. చైర్మన్ భరత్ కుమార్ రైతులు లేవనెత్తిన సమస్యలు, అడిగిన ప్రశ్నలకు సావదానంగా సమాధానం చెప్పారు. సంఘం పరిధిలో భవిష్యత్తులో తీసుకోబోయే అన్ని అంశాలను సభ్యులకు వివరించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ సహకార చట్టం సవరణ ప్రకారం భూమి కలిగిన వారికి మాత్రమే ఓటరుగా ఏ గ్రేడ్ నమోదు అయి ఉంటారని, అలాంటి వారికే ఓటు హక్కు ఉంటుందన్నారు. అలాగే ప్లాట్లు, సేల్ డీడ్, ఇంటి విలువ పత్రాలు వంటి వాటి పై రుణం పొందిన వారికి వాటధనం ఎంత ఉన్నప్పటికి సహకార సంఘం ఎన్నికల్లో ఓటు హక్కు ఉండదన్నారు. ఇలాంగి వారు బీ గ్రేడ్‌గా నమోదు అయి ఉంటారని, వీరు రుణం తీసుకొని సకాలంలో చెల్లించిన యేడల కూడ ఓటు హక్కు వినియోగించుకొనుటకు అనర్హులన్నారు. బ్యాంక్ పక్కన ఉన్న స్థలంలో నూతన షెడ్డు నిర్మాణం జరిపి అందులో రైతులకు ఎరువులు అందించే విధంగా ప్రయత్నం చేస్తామన్నారు. సహకార సంఘం అభివృద్దిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని చైర్మన్ సూచించారు. రైతులతో పాటు సంఘ సభ్యులు ఎప్పటికప్పుడు సంఘ మంచి చెడులను గమనిస్తూ సలహాలు, సూచనలు చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు నార్లకొండ మల్లమ్మ, గుండె బాల నర్సమ్మ, మొగుళ్ళ చిన్నయాదిరెడ్డి, పగిళ్ల బాల్ రెడ్డి, బిజిలి బాల నరసింహ, గుంట శ్రీనివాస్ రెడ్డి, ఇటికెల మహేందర్ రెడ్డి, మేకల రాములు పాల్గొన్నారు.



# మార్కెట్‌కమిటి పాలకవర్గంలో యూత్ కాంగ్రెస్‌కు స్థానం కల్పించాలి

## - ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసిన యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): కల్వకుర్తిలో కాంగ్రెస్‌కు అధికారం కైవసం చేసుకునేందుకు రాత్రింబవళ్ళు కష్టించి పనిచేసిన యువజన కాంగ్రెస్‌కు ఆహనగల్లు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన పాలకవర్గాల్లో స్థానం కల్పించాలని యూత్ కాంగ్రెస్ కల్వకుర్తి నియోజకవర్గ అధ్యక్షులు రాపోతు అనిల్‌గౌడ్ కోరారు. పారీ అధిష్టాన ఆదేశాలు, మార్గదర్శకాలకు అనుగుణంగా నియోజకవర్గవ్యాప్తంగా అహర్నిషలు కృషిచేసిన యూత్ కాంగ్రెస్‌కు సముచిత స్థానం కల్పించాల్సిన బాధ్యత ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిపై ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు ఆమనగల్లు, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కమిటి నూతన పాలకవర్గాల్లో యూత్ కాంగ్రెస్‌కు స్థానం కల్పించాలని కోరుతూ సోమవారం హైద్రాబాద్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిని నియోజకవర్గంలోని వివిధ మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులతో కలిసి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా అనిల్‌గౌడ్ మాట్లాడుతూ గత పదేళ్లుగా యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రతిపక్షంలో ఉంటూ అనేక పోరాట కార్యక్రమాలు నిర్వహించామని తెలిపారు. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పార్టీ పిలుపుమేరకు అన్ని కార్యక్రమాలను నిర్వహించడమే గాక ప్రజా సమస్యలపై యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అనేక పోరాటం నిర్వహించామని వెల్లడించారు. గ్రామాల్లో అప్పటి బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు యూత్ కాంగ్రెస్ శ్రేణులపై అక్రమకేసులు పెట్టించి ఇబ్బందులు గురిచేసినా గ్రామస్థాయి యూత్ కాంగ్రెస్ కార్యకర్త సైతం వెరువకుండ కాంగ్రెస్ జెండాను వదలలేదని గుర్తుచేసారు. పార్టీ బలోపేతానికి శాయశక్తులా కృషిచేసిన యువజన కాంగ్రెస్‌కు మార్కెట్ కమిటీల్లో అవకాశం ఇవ్వాలని ఎమ్మెల్యే గారిని కోరినట్లు అనిల్‌గౌడ్ తెలిపారు. ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేసినవారిలో యువజన కాంగ్రెస్ మాడ్గుల మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, కల్వకుర్తి మండల అధ్యక్షులు బీస బాలరాజు, ఆమనగల్ మండల అధ్యక్షులు రాజశేఖర్, ఆమనగల్ టౌన్ అధ్యక్షులు వస్పుల శ్రీకాంత్, యువజన కాంగ్రెస్ నాయకులు జావేద్, పర్వ పాకుల రమేష్, రమేష్ గౌడ్ ,గౌడుగు శ్రీశైలం తదితరులు ఉన్నట్లు అనిల్‌గౌడ్ వివరించారు.

# ఉత్తమ సేవలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయి



చౌదరిగూడ, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 30) : ప్రభుత్వ ఉద్యోగి తన పదవి కాలంలో ప్రజలకు చేసిన సేవలు స్థిరస్థాయిగా నిలిచిపోతాయని కాంగ్రెస్ పారీ మండల అధ్యక్షులు చలివేంద్రంపల్లి రాజు అన్నారు. షాద్‌నగర్ ట్రాన్స్‌కో డిఈ యాదయ్య పదవి విరమణ సందర్భంగా షాద్‌నగర్‌లోని ఓ ఫంక్షన్ హాల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యుత్ అధికారులతో రైతులకు ఎన్నో సేవలు చేశారని అన్నారు. ఆయనను ఇతర అధికారులు స్పూర్తిగా తీసుకొని తమ సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వెంకట్ నర్సింహరెడ్డి బాస్కర్, వేణుగోపాల్,అన్వర్ పాషా, బాల్‌రాజ్, అప్సర్ తదితరులు పాల్గోన్నారు.

# ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఎస్టీఎఫ్

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 30) : చేవెళ్ల మండల కేంద్రంలో సోమవారం స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (ఎస్టీఎఫ్) చేవెళ్ల మండల శాఖ కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షకార్యదర్శులు జనార్ధన్‌చారి, గోపాల్ మాట్లాడుతూ.... ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం విడుదల చేసిన జీవో నెం.25 అశాస్త్రీయంగా ఉందన్నారు. ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలని అన్నారు. ఉపాధ్యాయుల సర్దుబాటుకు ముందుగా బదిలీ ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేయాలని, ఉపాధ్యాయుల సమస్యల సాధనలో ఎస్టీఎఫ్ ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. అనంతరం నూతన మండల శాఖను ఎన్నుకోవడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా బి.కుమార్, అధ్యక్షులు జి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, సి.శ్రీనివాస్, కోశాధికారి పి.గురురాజశేఖర్, మహిళ అధ్యక్షురాలు పి.అనసూయను ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు రాంచెంద్రయ్య, లక్ష్మినారాయణ, రమేష్, సుధాకర్, వెంకటస్వామి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

# పదో డివిజన్ ఇంద్రానగర్లో సీసీ రోడ్ నిర్మాణ పనులు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 30):కుర్మల్ గూడ పదో డివిజన్ ఇందిరానగర్ లో సిసి రోడ్ నిర్మాణ పనులను ప్రారంభించారు.మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో గల పదవ డివిజన్ స్థానిక కార్పొరేటర్ బోద్ర మోని రోహిణి రమేష్ ఆధ్వర్యంలో కుర్మల్ గూడ ఇందిరానగర్ కాలనీలో సీసీ రోడ్డు పనులను బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు ఏఈఈ వినీల్ గౌడ్, నాయకులు బొద్ర మోని రమేష్,కుల్లా జంపయ్య, హరి,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏచూరి సీతారాం మరణం దేశ ప్రజలకు తీరని లోటు



బాలాపూర్ మేజర్ న్యూస్( సెప్టెంబర్ 30):సిపిఐ(ఎం) నాయకులు ఏచూరి సీతారాం మరణం దేశ ప్రజలకు తీరని లోటు అని సిపిఐ (ఎం) నాయకులు పేర్కొన్నారు. బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ల బాలాపూర్ గ్రామ నివాసులతో సిపిఐ సిపిఎం నాయకులు ఏచూరి మరణంతో దేశ ప్రజలకు తీరని లోటు అంటూ ఆయన చిత్రపటానికి ఘన నివాళులర్పిస్తూ పలువురు మాట్లాడారు... మతోన్మాద రాజకీయాలను సమర్ధవంతంగా ఎదుర్కొన్న నాయకుడు ఆయన అని అన్నారు. ఇండియా కూటమిలో కీలకమైన పాత్ర సీతారాం పోషించారని ఆయన ఆశయ సాధనకు కృషి చేయడమే ఆయనకు మనం ఇచ్చే ఘనమైన నివాళి అని తెలిపారు. సిపిఐ రాష్ట్ర నాయకులు జి రాములు, వృత్తి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు యాదగిరి చారి, బాలాపూర్ మండల సిపిఐ కార్యదర్శి వెంకటరెడ్డి, బాలాపూర్ మండల సిపిఎం సీనియర్ నాయకులు దాసరి బాబు, సీనియర్ జర్నలిస్టు అరవింద్ శర్మ, నాయినీ బ్రాహ్మణ రాష్ట్ర అధ్యక్షులు శేఖర్, బహుజన సంఘం నాయకులు రాజలింగం, సిపిఎం పార్టీ కార్యదర్శి ధనుంజయ ప్రకాష్, సీనియర్ నాయకులు ధనుంజయ సిపిఎం పార్టీ బీసీ డబ్ల్యూ నాయకులు మల్లికార్జున్, ఆంధ్ర బ్యాంకు మేనేజర్ సత్యనారాయణ,ఎస్సీ సంఘం రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీనివాస్, ఎం చంద్రయ్య, జిహెచ్ఎంసి మున్సిపల్ నాయకుడు సిహెచ్ యాదగిరి, జిహెచ్ఎంసి బి. బాబమ్మ, శ్రీధర్, రాములు, కలిసి ఘన నివాళి అర్పించారు.

# సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికి అందించాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 30) : తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికి అందించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ప్రగ్యాత పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనిత్య అన్నారు. బతుకమ్మ పండుగను పురస్కరించుకుని సోమవారం ప్రగ్యాత పాఠశాలలో బతుకమ్మ సంబరాలు నిర్వహించారు. ఈసందర్భంగా చిన్నారులు బతుకమ్మలను పేర్చి బతుకమ్మ అటాపాటలతో అలరించారు. ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత బతుకమ్మ పండుగకు ప్రత్యేక గుర్తింపు లభించిందన్నారు. తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలను నేటి తరానికి అందిందాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. బతుకమ్మ పండుగ ప్రకృతితో కూడుకుందన్నారు. పూలను పూజించే పండుగ బతుకమ్మ అని, మహిళమణులంతా 9రోజుల పాటు ఘనంగా జరుపుకుంటారన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు ఉన్నారు.

# స్వచ్ఛత హి సేవ కార్యక్రమం

## విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన ఎంపీడీఓ, ఎండిఓ







కేశంపేట్ మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30): స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కార్యాలయం నుండి రెండు కిలోమీటర్లు స్వచ్ఛ రన్ ఏర్పాటు చేయడం జరిగింది, అని ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి తెలిపారు. ఇందులో భాగంగా కేశంపేట మండలం నుండి ఉత్సావంత మైన యువత మరియు ఆర్కే ఆర్మీ ఫిట్నెస్ క్లబ్, కేశంపేట్ ,మండలంలోని గ్రామల యువత పాల్గొన్నారు . ఈ కార్యక్రమం సహకరించిన యాదయ్య, పవన్ కుమార్ రెడ్డి ,రామకృష్ణ పాల్గొన్నారు. మొదటి విజేతగా వై.మదన్ కుమార్, రెండవ విజేతగా ఎస్.మల్లేష్, మూడో విజేతగా ఎం.నవీన్, రెండు కిలోమీటర్ల రన్ లో విజేతలుగా నిలిచారు. ఎంపీడీఓ రవిచంద్ర కుమార్ రెడ్డి,ఎంపీఓ, కృష్ణయ్య , గ్రామ పంచాయతీ కార్యదర్శి విద్యావతి, ,కాకునూరు గ్రామపంచాయతీ కార్యదర్శి రమాదేవి, కొండారెడ్డిపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శి స్వరూప్, గ్రామ పంచాయతీల కార్యదర్శిలు పాల్గొన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబురాలు



ఆమనగల్లు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30): ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం బతుకమ్మసంబురాలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ శ్రీపాద శర్వాణీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థినీలు, వైస్ ప్రిన్సిపల్, అధ్యపకురాళ్ళు పాల్గొని రంగు రంగుల పూలతో అలంకరించిన బతుకమ్మలను ఉంచ భక్తశ్రద్ధలతో ఆటాపాటలతో సంబురాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వాణి, అధ్యాపకురాళ్ళు నవనీత, శ్రీవాణి, అధ్యపకులు చంద్రప్రకాష్, శంకర్,రామకృష్ణ, లింగమయ్య, గోపాల్,రాజ్‌కుమార్, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ఆరోగ్య పరీక్షలు

★స్వచ్చుతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా సిబ్బందికి వైద్యపరీక్షలు నిర్వహించిన వైద్యులు



ఆమనగల్లు , మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30): ఆమనగల్లు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. స్వచ్చుతా హీ సేవా 2024 కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ ఛైర్మన్ నేనావత్ రాంపాల్‌నాయక్, వైస్ ఛైర్మన్ దుర్గయ్య, కమీషనర్ వసంతల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ఆమనగల్లు సి.హెచ్.సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పరీక్షత్ నరేంద్ర, హెచ్ఇఓ తిరుపతిరెడ్డి, వైద్య సిబ్బంది హాజరై పారిశుధ్య సిబ్బందికి ఆరోగ్యపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ రాంపాల్‌నాయక్ మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులు ఆరోగ్యంగా వుంటేనే పట్టణం పరిశుభ్రంగా వుంటుందన్నారు. పారశుధ్య కార్మికుల సేవలు వెలకట్టలేనివని, వారి ఆరోగ్య పరిరక్షణకు మున్సిపల్ పాలకవర్గం ఎల్లవేళలా సహకారం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సపల్ కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, సిబ్బంది, ప్రభుత్వాసుపత్రి ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం సర్వసభ్య సమావేశం

**- రైతులు సకాలంలో ఉన్నారు చెల్లించండి - సంఘంలో 1945 మంది రైతులకు రుణాలు ఇచ్చాం - 715 మందికి రుణమాఫీ, 1220 మందికి త్వరలో రుణమాఫీ**

**- జిల్లాలో యాచారం సహకార సంఘం అభివృద్ధిలో ముందంజ చైర్మన్ రాజేందర్ రెడ్డి**

యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):. యాచారం ప్రాథమిక సహకార సంఘం సర్వసభ్య సమావేశం చైర్మన్ తోటిరెడ్డి రాజేందర్ రెడ్డి అధ్యక్షతనతో సొసైటీ కార్యాలయంలో సమావేశాన్ని సోమవారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ... సకాలంలో రైతులు రుణాలు చెల్లించి సహకార సంఘానికి ప్రతి రైతు తోడ్పడాలని విజ్ఞప్తి చేశారు. జూన్ జూలైలో 70% రుణాలు వసూలు చేయాలి. కానీ 50% వసూలు అవుతున్నాయని తెలిపారు. సంఘం అభివృద్ధికి నష్టం జరుగుతుందని తెలిపారు. కొత్త వాళ్లకి రుణాలు ఇవ్వాలంటే, పాత వాళ్లు రుణాలు తీసుకొని రుణాలు చెల్లించకపోతే పై అధికారులు బడ్జెట్ ఇవ్వలేకపోతున్నారని సమావేశంలో మాట్లాడారు. ఇప్పటికీ సహకార సంఘంలో 1940 మందికి రుణాలు తీసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం 715 మందికి రైతు రుణమాఫీ చేయబడింది. మిగతా 1228 మందికి రుణమాఫీ కాలేదని, ఆధర్ లేకపోవడం, ఫ్యామిలీ నిర్ధారణ ఇంటిపేరు రకరకాల సమస్యలు ఉండడంతో రుణమాఫీ కాలేదని తెలిపారు. ఇలాంటి అంశాలని రైతులు అర్థం చేసుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరికి రాష్ట్ర ప్రభుత్వం రైతుల అకౌంట్లో నిధులు కేటాయిస్తే రైతు రుణమాఫీ వస్తుందని ఆయన భరోసా ఇచ్చారు. 2024 25 అంచనా బడ్జెట్ సుమారు 2.37 కోట్లు అంచన వేసినప్పుడు తెలిపారు. సొసైటీ పాలకవర్గం చొరవతో కొత్త భవనం కట్టుకున్నాము. త్వరలో సహకార సంఘం భవనాన్ని ఎమ్మెల్యే సహకారంతో ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కారింగు యాదయ్య, డైరెక్టర్లు పాచ్చ భాష, మధుకర్ రెడ్డి, గురిగే అయిలయ్య, మాధవి, మక్కపల్లి స్వరూప, కొండాపురం కలమ్మ, ఆంబోచ్ లక్ష్మయ్య, సీఈవో నాగరాజు, క్యాషియర్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బైకులు దొంగిలించిన 5 మంది నేరస్తులు అరెస్ట్

**- 23 బైకులు స్వాధీనం -20 కేసుల్లో పోయిన బైకుల విలువ 9 లక్షలు**

**-రికవరీ చేసిన హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీసులు -నేరస్తులు ఎంతటి వారైనా తప్పించుకోలేరు -బాధితులకు కోర్టు ద్వారా బైకులు అందజేత**

**-రాచకొండ మహేశ్వరం డిసిపి పి సునీత రెడ్డి**

యాచారం మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 30):. పార్కు చేసిన బైకులను దొంగిలించి మారుమూల గ్రామాలలో అమ్మి డబ్బు సంపాదిస్తున్న 5 మంది నేరస్తులను అరెస్టు చేసినట్లు యాచారం పోలీస్ స్టేషన్ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో రాచకొండ మహేశ్వరం డీసీపీ డి సునీత రెడ్డి వెల్లడించారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఈనెల 29న నక్క ర్త ,మేడిపల్లి హైదరాబాదు గ్రీన్ ఫార్మసిటి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాలు తనిఖీ భాగంగా స్పెండర్ బైక్ అనుమానంతో పట్టుకున్నారు. వాహనానికి సరియైన పత్రాలు లేకపోవడం వలన అతని విచారించగా బైకు ను దొంగిలించినట్లు అనుమానం వచ్చింది. అతనిని విచారించగా.. తలకొండపల్లి మండలం, వెంకట్రావు గ్రామానికి చెందిన దుబ్బ హర్షవర్ధన్, ఐటిఐ చదివి జలసాలలకు అలవాటుపటి సులభంగా డబ్బు సంపాదించాలని దొంగతనం చేసిన అనుభవం ఉండటం చేత, హైదరాబాదులో అఫ్జల్గంజ్ ,మహబూబ్నగర్, ఇబ్రహీంపట్నం ,ఆదిభట్ల మంచాల,యాచారం, హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ ప్రాంతాలలో పార్కు చేసిన మోటర్ సైకిల్ ను ఒక మాస్టర్ తయారు చేసుకొని తన పథకంలో తన అనుచరులైన యాచారం మండలం, మేడిపల్లి, నంది వనపర్తి గ్రామాలకు చెందిన ఎడ్ల రాజు బీత జంగయ్య మహమ్మద్ అమర్ అలీ చాల నాగరాజు తో పరిచయం ఏర్పడి వీళ్ళ నలుగురు ద్వారా అమాయక పేద ప్రజలకు రైతులకు అమ్మి డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో నేరాలకు పాల్పడ్డారని ఆమె తెలిపారు. ఆ బైకులను నేరస్థులు కూడా వాడుతూ తమ ఇండ్లలో దాచిపెట్టుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. ఇబ్రహీంపట్నం ఏసిపి కెవిపి రాజు, సీఐ నరసింహారావు ఎస్సై తేజంరెడ్డి ,సిబ్బంది ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరాలను ఛేదించి నేరస్తులను అరెస్టు చేసినట్లు విలేకరుల సమావేశంలో తెలిపారు. కేసు చేదించిన కానిస్టేబుల్ లకు డిసిపి ఆధ్వర్యంలో అవార్డు అందించారు.సిపి ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీ ఉంటుందని తెలియజేశారు. దొంగతనాలకు పాల్పడేవారు ఎంతటి వారైనా తప్పించుకోలేరు అని చెప్పారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో 49 మంది నేరస్తులు ఉన్నారని తెలిపారు. వారి పైన దృష్టి సారించాలని సూచించారు. నిందితులను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసిపి కెవిపి రాజు, సిఐలు ఏ నరసింహారావు, రాఘవేందర్ రెడ్డి, పప్పా నాయక్, శంకర్ కుమార్, సత్యనారాయణ, ఎస్ఐలు మధు, తేజం రెడ్డి, సత్యనారాయణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేఎంసీలో కార్మికులకు అండగా ఉంటాం

### – మేయర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

గండిపేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 30) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో మున్సిపల్ సిబ్బందికి అండగా ఉంటామని కార్పోరేషన్ మేయర్ మద్దెల లతాప్రేమ్‌గౌడ్ అన్నారు. సోమవారం కార్పోరేషన్ పరిధిలోని స్వభావ్ స్వచ్ఛతా, సంస్కార్ స్వచ్ఛతా అనే థీమ్‌తో ఖాళీమందిర్ దగ్గరలోని జేఎస్ ఫంక్షన్‌హాల్‌లో పారిశుద్ధ్య సిబ్బందితో సహపంక్తి భోజన కార్యక్రమంలో మేయర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎండకు ఎండుతూ.. వానకు తడుస్తూ.. చలికి వణుకుతూ.. పారిశుద్ధ్య కార్మికులు పని చేస్తారన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా ముందుగా పారిశుద్ధ్య సిబ్బందే స్పందిస్తారన్నారు. నిరంతరం ప్రజల కోసం పని చేసే కార్మికులకు తాము ఎల్లప్పుడు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ మంజులత, డిప్యూటీ ఈఈ జీ.యాదయ్య, ఏఈఈ రాజ్‌కుమార్, ఆర్ఐ శివ, సానిటరీ ఇన్‌స్పెక్టర్ నరేష్, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్ కలెక్టర్లు, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఆపరేటర్లు, రామాంజులు, మల్లేష్, వెంకటేష్, కృష్ణ, సుభాష్, శ్రీనివాస్, శ్రీధర్, నవీన్, రాము తదితరులు పాల్గొన్నారు.

## తమ ప్లాట్లు కబ్జాకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు పిర్యాదు

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 30) : తమ ప్లాట్లను కబ్జాకు యత్నిస్తున్న జైన్ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మేడబోయిన జంగయ్య, కె.సుదర్శన్ రెడ్డిలు పోచారం ఐటి కారిడార్ పోలీసు స్టేషన్‌లో పిర్యాదు చేశారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి శ్రీరామ్ నగర్ కాలనీ సర్వే నంబర్ 27, 28లోని ప్లాట్ నంబర 171లో 249 చదరపు గజాల విస్తీర్ణం కలిగిన ప్లాటును మహమ్మద్ మాలిక్ బాషా, సయ్యద్ నూర్ అహ్మద్‌ల నుండి కొనుగోలు చేయుటకు జంగయ్య అగ్రిమెంట్ చేసుకోవడం జరిగిందని,అలాగే ఏ.రఘువర్ధన్ రెడ్డి, మధుసుదన్ రెడ్డిల నుండి ప్లాట్ నంబర్ 171లో 240 చదరపు గజాల ప్లాట్‌ను కొనుగోలుకు కె.సుదర్శన్ రెడ్డి ఒప్పందం చేసుకోవడం జరిగిందని వారు ఇరువురు పోలీసులకు ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు. శ్రీరాం నగర్ కాలనీలోని పార్కు స్థలాన్ని జైన్ కన్‌స్ట్రక్షన్స్ యాజమాన్యం కబ్జా చేసుకోవడంతో పాటు తమ రెండు ప్లాట్లు కబ్జాకు యత్నిస్తున్నారని, సదర్ యాజమాన్యంపై చట్ట పరమైన చర్యలు తీసుకొని తమకు తగు న్యాయం చేయాలని కోరారు.

## టైరు పేలి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టిన కారు – ప్రమాదంలో ఒకరి మృతి, ఇద్దరికి గాయాలు



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 30): కారు టైర్ పగిలిపోవడంతో అదుపు తప్పి ఎదురుగా వస్తున్న లారీని ఢీకొట్టిన సంఘటనలో ఓ వ్యక్తి మృతి చెందాడు. జీజే 14 ఏకే 5424 నెంబరు గల కారులో డ్రైవర్ రవికుమార్, రవిచంద్రన్, విశ్వనాథ్ వెంకటరమణయ్యలు సోమవారం హైదరాబాద్ నుంచి కర్నాటక రాష్ట్రం మల్కెడ్‌కు బయలుదేరారు. ఈ క్రమంలో బొంరాస్‌పేట్ పెద్ద చెరువు దగ్గరికి రాగానే కారు టైర్ పగిలిపోవడంతో అతివేగంగా వెళ్తున్న కారు అదుపు తప్పి ఎదురుగా వస్తున్న కేఏ 32 సీ 7091 నెంబరు గల లారీని ఢీకొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న విశ్వనాథ్ వెంకటరమణయ్య (49) అక్కడిక్కడే మృతి చెందాడు. డ్రైవర్ రవికుమార్, రవి చంద్రన్‌కు గాయాలు కావడంతో కొడంగల్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి సోదరుడు విశ్వనాథ్ భాస్కర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్